17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 13 మార్చి 2024 | పేజీలు 12

## సూపర్ 6 పథకాలతో
# రాష్ట్రం సుభిక్షం

రాష్ట్రం అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం

అభివృద్ధి, సంక్షేమం కావాలంటే తెలుగుదేశం రావాలి

రూరల్ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయి

వాటిని నిర్ణీత గడువులోగానే పరిష్కరిస్తా..

సూపర్-6 కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత

రూరల్ మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్,**

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ పరిధిలోని ఆదర్శ నగర్, సుందరయ్య కాలనీ, జాకీర్ కొట్టాల తదితర ప్రాంతాలలో జనసేన రాప్తాడు ఇంచార్జి సాకే పవన్ కుమార్ ఇతర జనసేన తెదేపా నాయకులతో పాటు ఆమె బాబు సూపర్ -6 కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు,

మిగతా 02 ▸▸



- సీసీ కెమెరాల ఏర్పాటులో చిత్తశుద్ధి ఏది?
- ఇంటి దొంగల పనేనని స్థానికుల అనుమానాలు
- చెత్త కాల్చితే లాభం ఎవరికి?
- డంపింగ్ యార్డ్‌లో బట్టబయలవుతున్న అనంత రహస్యం

మండుతున్న డంపింగ్ యార్డ్ (ఫైల్ ఫోటో)

## 1..2..3..ఛీఛీ 4వ సారీ
# తగలెట్టేశారు!!

ఒకసారి కాదు రెండోసారి కాదు మూడోసారీ... ఛీఛీ నాలుగోసారి తగలెట్టేశారు. అధికార పాలకుల పర్యవేక్షణ లోపమా... కాదు కాదు ముమ్మాటికి ఇది కొందరు కావాలనే చేస్తున్న పనిగా స్థానికుల అభిప్రాయం.

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

**అంత పెద్ద డంపింగ్ యార్డ్‌కు ఒక్కరే కాపలా..**



రూ.కోట్లల్లో జరుగుతున్న బిల్లులు చూస్తే అధికార పాలకులకు ఎప్పటికైనా ముల్లుల్లా తయారవు తున్నాయి. ఇప్పటికే అనంతపురం అర్బన్ గుత్తి రోడ్డులోని డంపింగ్ యార్డ్‌లో చెత్త మాటిమాటికి తగలబడుతుండడంతో ఉన్న అనుమానాలే కాక లేని అనుమానాలు కూడా కలుగుతున్నాయి స్థానికులకు. ఇప్పటికే ఇక్కడ చెత్తను తరలించినట్లుగా, ఎరువుగా మార్చినట్లుగా లెక్క తప్పించారు. ప్రశ్నించే పాలకుల నోటికి గుడ్డలు కుక్కారు. అంతా వారి ఇష్టం అన్నట్లుగా ఈ చెత్తలోనే మూగజీవాలకు నిబంధనలకు విరుద్ధంగా ఆపరేషన్లు చేస్తున్నారు.

03



## పలు గ్రామాలలో కేంద్ర సాయుధ
# బలగాలతో పోలీసుల కవాతు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని కృష్ణంరెడ్డి పల్లి, పూలకుంట, చియ్యేడు, ఉప్పరపల్లి గ్రామాలలో ఈరోజు కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, బి ఎస్ ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ ధర్మేంద్ర సింగ్, ఇటుకలపల్లి సి.ఐ నరేంద్రరెడ్డి, ఎస్సై రాఘవేంద్రరెడ్డిల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలోని ప్రధాన రహదారులలో మరియు ముఖ్యమైన కాలనీల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. అనంతపురం రూరల్ సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.





## బలిజల అభ్యున్నతికి
# కృషి చేస్తా

స్పష్టం చేసిన అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

బలిజల అభ్యున్నతికి తన వంతు తోడ్పాటును సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తానని కళ్యాణ దుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలి నేని సురేంద్రబాబు భరోసా కల్పించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణదేవ రాయలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంగళవారం ఆయన నివాసంలో శ్రీకృష్ణదేవరాయల బలిజ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజలకు ఆరాధ్య దైవంగా భావించే శ్రీకృష్ణదేవరాయలు ప్రపంచ ప్రఖ్యాతిని గాంచారని తెలిపారు. ఆయన చేసిన పరిపాలనతోనే ఆయనకు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించిందని తెలిపారు. వేల ఏళ్ళ క్రితం ఆయన అందించిన సుపరిపాలనకు నిదర్శనం నేటి చెరువులు పాలనా దక్షత

04 పేజీలో

## వడదెబ్బ నివారణ
# చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

03

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హీట్ వేవ్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో స్వచ్ఛంద సంస్థలతో, అధికారులతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందనే





## అందరికీ ఉపాధి కల్పించేలా
# ఉన్నత విద్యలో మార్పులు

- సాంకేతికతను మెరుగుపరుచుకుంటేనే ఉపాధ్యాయ అవకాశాలు
- ఆర్ట్స్ కళాశాల రెండవ గ్రాడ్యుయేషన్ డే లో కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అందరికీ ఉపాధిని అందించాలనే సంకల్పంతో ఉన్నత విద్యలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ తెలిపారు. ఉన్నత విద్య చదివిన ప్రతి విద్యార్థికి ఒక చేతిలో డిగ్రీ మరొక చేతిలో ఉద్యోగ పత్రం అనే నినాదంతో కళాశాల విద్యాశాఖ ముందుకెళ్తోందని పేర్కొన్నారు. మంగళవారం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన రెండవ గ్రాడ్యుయేషన్ దినోత్సవానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న సమాజంలో సాంకేతికత అవసరం ఎంతైనా ఉందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికత ఎందరికో ఉపాధిని కల్పిస్తోందని చెప్పారు. సాంకేతిక లో వస్తున్న మార్పులను అధిగమించడం ద్వారా మెరుగైన ఉపాధిని

మిగతా 04 ▸▸

## టిడిపి కార్యకర్త మృతికి నివాళులు అర్పించిన యువనేత అమిలినేని యశ్వంత్



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** టిడిపి కార్యకర్త మృతికి తెలుగుదేశం పార్టీ యువనేత అమిలినేని యశ్వంత్ నివాళులు అర్పించారు. బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు బోరు గౌడ అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న యువనేత గ్రామానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు, సుగేపల్లి సత్యనారాయణ, రాయలదొడ్డి మంజప్ప, వెంకటేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో మైనర్ బాలిక మిస్సింగ్ కావడంపై కేసు నమోదు

### రంగంలోకి ప్రత్యేక బృందాలు... బాలిక ఆచూకీ కోసం పోలీసుల తీవ్ర ప్రయత్నం

### కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో ఓ మైనర్ బాలిక కనుబడకుండా పోవడంపై మిస్సింగ్ కేసు నమోదు చేశామని కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు తెలిపారు. సదరు మైనర్ బాలిక ఆచూకీ మరియు కేసు ఛేదింపునకై ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపామన్నారు. టెక్నాలజీని ఉపయోగించి గాలింపు చేపట్టినప్పటికీ ఇంకా ఆ అమ్మాయి ఆచూకీ లభ్యం కాలేదు. త్వరలోనే ఆ అమ్మాయి ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు అప్పజెప్పుతామని పేర్కొన్నారు. పోలీసులు స్పందించలేదని సదరు మైనర్ బాలిక తల్లి సోషల్ మీడియాలో చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.

## సూపర్ 6 పథకాలతో రాష్ట్రం సుభిక్షం



మొదటి పేజీ తరువాయి

కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్తూ.. సూపర్ -6పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ప్రతి ఇంట్లో సంక్షేమం అందించేలా పథకాలు రూపొందించారని వివరించారు. ముఖ్యంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి నెల మహిళలకు 1500ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ అమ్మకు వందనం పేరుతో 15వేల ఆర్థిక సాయం, ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి వంటి వాటి గురించి వివరించారు. చాలా మంది కాలనీ వాసులు వివిధ సమస్యలను సునీత దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీ వచ్చిన ఐదేళ్లలో సమస్యల పరిష్కారం పై ఏరోజు దృష్టి పెట్టలేదని సునీత విమర్శించారు. టీడీపీ అధికారంలోకి రాగానే నిర్ణీత గడువులోగానే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు పై కాలనీలనుంచి పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

కాలనీలోనే వారందరికీ సునీత కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 50కుటుంబాల నుంచి సుమారు వంద మంది వరకు పార్టీలో చేరారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ వైసీపీ నుంచి వచ్చామన్న భావన పెట్టుకోవద్దని.. ఇక్కడ మనం ప్రజలకు మేలు చేయడమే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అది వైసీపీతో సాధ్యం కాదు కాబట్టే అనేక మంది పార్టీలోకి వస్తున్నారని.. ఇక్కడ అందరితో కలసిపోయి పని చేయాలన్నారు. రాప్తాడులో టీడీపీ గెలుపే మన లక్ష్యంగా కావాలని వారికి సూచించారు.

అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న తెదేపా కార్యకర్త వినోద్ ను సునీతమ్మ గారు పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. చింటూ, సుందర్, పవన్, సాయి చరణ్, దని, సన్నీ, చరణ్, అనిల్ కుమార్, మున్నా, షమీర్, నరేష్, ప్రదీప్, దీపక్, నబిరసూల్, బాబా, చిన్నా, ఆది, దివాకర్, నూర్, అనిల్, మధు, రవి, అల్లిపీరా, సాయి జయకృష్ణ, బాలాజీ, తేజ, చిన్న, అమీన్, జైనుల్లా, అభిషేక్, ఘని, నవీన్, కుమార్, హరి, గంగాధర్, మణితేజ, మోహన్, జగదీశ్, చిన్న, అరుణ్, బాబా, సాయి జగన్, లింగ, రేవంత్, మాపూజ్, యశ్వంత్, సన్నీ, భరత్, ప్రతాప్, శేఖర్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పవన్ కుమార్, తెదేపా కన్వీనర్ జింకా సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జిలు జయకృష్ణ, రఘుతోపాటు జనసేన, తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించి... తెదేపా నాయకుల్ని కలిసిన గుమ్మనూరు నారాయణ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి దివ్యాంగుడు అనంతపురం జిల్లా అధ్యక్షులు అప్పన్న గారి కుమార్ బామ్మర్ది ఓబులేష్ సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గుమ్మనురు జయరాం ఆదేశాల మేరకు గుమ్మనూరు నారాయణ మంగళవారం ఓబులేష్ కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మీ కుటుంబానికి ఎప్పుడు గుమ్మనూరు కుటుంబ సభ్యులు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిమల ప్రభాకర్ చౌదరి బామర్ది విజయ్ ఆరోగ్యం బాగా లేనందున విషయం తెలుసుకున్న నారాయణ ప్రభాకర్ చౌదరి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వీరితోపాటు పార్టీ సీనియర్ నాయకులు బి శ్రీనివాసులు రెడ్డి, జింకల సంజీవ రంగస్వామి, వారి కుటుంబాల దగ్గరికి వెళ్లి మాట్లాడి ఈసారి చంద్రబాబు నాయుడు మాకు అవకాశం ఇస్తారని ఆశతో మీ దగ్గరికి వచ్చామని, మీరు మాకు సహాయం చేయాలని సంప్రదించారు. వెంటనే వారు స్పందించి మేము తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకులం పార్టీ కోసం వివరచన కచ్చితంగా పనిచేస్తాం అందులో మీలాంటివారు మా నియోజకవర్గానికి వస్తే నియోజకవర్గ అభివృద్ధి చెందడమే కాక



కార్యకర్తలను కూడా బాగుపడడం ఖాయమన్నారు. ఎందుకంటే గతంలో చాలామంది వచ్చే కార్యకర్తలను ప్రేమించుకుని గాలికి వదిలేసారు. ఈసారైనా మీరు కార్యకర్తలకు అన్యాయం చేయటకు ఉన్న న్యాయం చేయాలని తెలియజేశారు. నారాయణ మాట్లాడుతూ ఏది ఏమైన గుంతకల్లు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం నీకోసం సేవ చేయడానికి ఈ నియోజకవర్గానికి వచ్చాము ఎవరికైనా ఎటువంటి సమస్య ఉన్న 24 గంటల్లో పరిష్కరిస్తామన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చంద్ర, ఆచారి, ఓబులేష్, రవి, చిరంజీవి, హమాలి గోపాల్, రామాంజనేయులు, పోతులూరి ఆచారి, రాఘవ, లక్ష్మన్న, తిమ్మప, వంశీ, వెంకీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులో గల వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బోర్గల భాష కుమారుడు చాంద్ బాషా పుట్టినరోజు సందర్భంగా నిర్వహించినట్లు వారు తెలిపారు.

## వైసిపి విస్తృతంగా ప్రచారం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు హర్షవర్ధన్ రెడ్డి మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీ, కోన రోడ్డు కాలనీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పథకాలలో లబ్ధి పొందింటే జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలో బొంబాయి రమేష్ నాయుడు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు, యాడికి ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, బ్రహ్మానందరెడ్డి, పంచకట్టు వెంకటరామిరెడ్డి, డిపుల్ శంకర్ ఓగేటి శ్రీరంగా, పొంతల హరీష్, కోట వీధి, భాస్కర్ రెడ్డి, పం శెట్టి నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ పటాన్ ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనేకల్లులో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14 సంవత్సరాలలో పడిన సందర్భంగా వై.యస్. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంను కనేకల్లు మండల మండల కేంద్రం ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న దివంగత నేత డా వై.యస్.రాజశేఖర రెడ్డి విగ్రహనీకి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో గడచిన 13 ఏళ్ళలో ఎన్నో సవాళ్ళను అధిగమించి, సంపూర్ణ ప్రజా బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దాదాపు అన్ని హామీలు అమలు చేయడమే కాక చెప్పని హామీలతోపాటు, అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజారంజకంగా పరిపాలన చేస్తున్నారు. అనంతరం భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, స్థానిక సర్పంచ్ భర్త వైసీపీ నాయకులు సోమన్న డాక్టర్ మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాల్యం బ్రహ్మయ్య, లోకేష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నుంచి వైసీపీలో చేరిక



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధి లోని వేములపాడు గ్రామానికి చెందిన 50మంది టిడిపి కార్యకర్తలు మంగళవారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ నాయకుడు కళ్యాణ్ తాడిపత్రి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ హర్షవర్ధన్ రెడ్డి కార్యకర్తలకు వైఎస్ఆర్సిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు ఆకర్షితులై పార్టీలకు చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, బొంబాయి రమేష్ నాయుడు, కాసా చంద్రమోహన్, బ్రహ్మానందరెడ్డి, పంచ కట్టు వెంకటరామిరెడ్డి, నిప్పుల శంకర్, ఓగేటి శ్రీరంగా తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా 'ఇసిసి డే'



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో ఉమామహేశ్వర నగర్ సెంటర్ నందు 'ఇసిసి డే' కార్యక్రమమను మంగళవారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ గుత్తి సిడిపిఓ ఢిల్లీశ్వరి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ కృష్ణవేణి, అంగన్వాడి వర్కర్ వెంకటలక్ష్మి, హెల్పర్ రాధ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పోషకాహారము గురించి వివరింగా తెలిపారు. అలాగే ప్రీ స్కూల్ కైట్ రకారకాలుగా ఇవి తెలియజేశారు. కలర్స్ గురించి, పూష్పాలు, ప్రీస్కూల్ కిట్ గురించి తెలియజేశారు. రాయించడం, పాటలు పాడించడం, కథలు, ఆటలు, రూమాలు వాడటం, థ్యాంక్స్ చెప్పడం, చేతులు శుభ్రం చేసుకోవడం లాంటి వాటి గురించి పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు ఇతరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌తో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి భేటీ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు శంఖారావం అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా పివికెకె కాలేజ్ నందు మరియు తాడిపత్రి నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరడమైనది. నా అభ్యర్థిత్వాన్ని మరొక అభ్యర్థిత్వ కాపీని అందజేయడం జరిగిందని బిఎస్ కృష్ణారెడ్డి తెలిపారు.



# 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న వైఎస్ఆర్‌సీపీ

## వైఎస్సార్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి జెండా ఆవిష్కరణ



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఆదేశాలు మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాలు పూర్తి చేసుకుని 14 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మంగళవారం గుమ్మగట్ట మండలంలో వైయస్సార్ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుమ్మగట్ట మండల కన్వీనర్ మరియు జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గౌనీ లక్ష్మి కాంతరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, నేతృత్వంలో గడిచిన 13 ఏళ్లలో ఎన్నో సవాళ్లను అధికమించి, సంపూర్ణ ప్రజాబలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేని ఫెస్టివల్ లో ఇచ్చిన దాదాపు అన్ని చేయూత, ఆసరా, విద్యా దీవన, అమ్మ ఒడి, హామీలు అమలు చేయడమే కాక చెప్పని హామీలతో పాటు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజా రంజకంగా పరిపాలన చేస్తున్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సి సిపి సీనియర్ నాయకులు గోనాభావి ప్రతాప్ రెడ్డి, బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, కోనాపురం ఈశ్వర్ రెడ్డి, గుమ్మగట్ట మాజీ సర్పంచ్ చిత్ర శేఖరప్ప, రాఘవేంద్ర రెడ్డి, ఎస్ఎస్ఎల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, గోనాభావి ఎంపీటీసీ గోవింద్, బిసి సెల్ జిల్లా ఉప అధ్యక్షులు కలుగోడు శివ, గలగల గ్రామ సర్పంచ్ సిద్ధన్న, బేలోడు రామాంజినేయులు, 75వీరాపురం రవి, ఎర్రిస్వామి, భూపసముద్రం రుద్రప్ప, డీలర్ అంజి, గుమ్మగట్ట రాజు, సయ్యద్ భాషా, సి మల్లికార్జున, ఎంపీటీసీ బగడప్ప, బీటీపీ పన్నూరుస్వామి, గోనాభావి గ్రామ సర్పంచ్ రాజేష్, తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్నను మళ్ళీ సీఎం చేసుకుందాం

## విశ్వేశ్వర రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం - నియోజవర్గమహిళ వైఎస్ఆర్సిపి సభ్యులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీసులో బెలుగుప్ప జడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉరవకొండ నియోజవర్గ మహిళా సభ్యులు జడ్పిటిసి పార్వతమ్మ, ఉరవకొండ మాజీ ఎంపీపీ చంద్రమ్మ, బెలుగుప్ప వైస్ ఎంపీపీ పుష్పవతి, సోషల్ వెల్ఫేర్ స్టేట్ డైరెక్టర్ నిర్మలమ్మ మహిళ సమైక్య జిల్లా కమిటీ సభ్యులు సరస్వతి, వెంకటమ్మ, ఎంపీటీసీలువరలక్ష్మి, శకుంతలబాయి సర్పంచ్ సాలి భాయి రవితేజ మండల సమైక్య అధ్యక్షురాలు ఉమారాణి మండల కమిటీ సభ్యులు రమాదేవి, యశోదమ్మ, ప్రవీణ మరియు వైఎస్ఆర్సిపి మహిళా సభ్యులు పాల్గొని అనంతరం బెలుగుప్ప గ్రామంలో గడపగడపకు వెళ్లి వైయస్సార్సీపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో ఏవైతే సంక్షేమ పథకాలు అందినయో ఎంత లబ్ధి పొందారో ఆ వివరాలను వారికి తెలిపి మరల సంక్షేమ పథకాలు కావాలి, రావాలంటే మరల సీఎంగా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డి గెలిపించుకోవాలని తెలిపి ప్రతి ఒక్కరిని వైయస్సార్సీపి పార్టీకి ఓటు వేసి గెలిపించండి అని అడగడం జరిగింది.

## 'నాలుగు రోడ్ల మధ్య సర్కిల్లో గుంత తవ్వి వదిలారు' అనే శీర్షికకు స్పందించిన అధికారులు



### సూర్య వార్తకు స్పందించిన అధికారులు

**కనేకల్ మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర పంచాయతీ త్రాగునీరు కొళాయి వాలు గుంత ప్రమాదకరంగా ఉంది. గుంతలో పడి చాలామంది కాళ్లు చేతులు విరిగిపోయాయని చాలా ప్రమాదకరంగా ఉందని నాలుగు రోడ్ల మధ్య గుంత తవ్వి వదిలారు అనే వార్తను ఆదివారం ప్రచురణ అయింది. ఈ వార్తకు స్పందించిన పంచాయతీ అధికారులు మంగళవారం మట్టితో గుంతని కప్పేశారు. దీనివలన పరమాదాలను జరగకుండా అధికారులు నివారించారు.

# ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శింగనమల మేజర్ న్యూస్ :** యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ని స్థాపించి 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా దివంగతనేత డాక్టర్ వైయస్సార్ విగ్రహం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాడిసియంయస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి,జేసియస్ మండల కన్వీనర్ వెంకట రమణ,వైట్కసిపి యూత్ కన్వీనర్ బెస్త ప్రసాద్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వరికూటి ఓబుళపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దివంగత నేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందాని పార్టీ శ్రేణులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామిరెడ్డి మాట్లాడుతూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్టాలను చూసి,ప్రజా సమస్యలు విని పుట్టిన పార్టీ,జగనన్న తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసి నేను విన్నాను..నేను ఉన్నాను" అని భరోసా ప్రజలకు కల్పిస్తూ, ప్రజలకు అండగా వై.యస్.ఆర్.సి.పి ని స్థాపించి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధేయంగా పాలన సాగిస్తూ పార్టీని 13 సంవత్సరాలు నడిపి నేడు 14వ వసంతంలోకి విజయవంతంగా ముందుకు తీసుకెళు న్నారని తెలిపారు. జన నేత జగనన్నకు, వై.యస్.ఆర్.సి.పి నాయకులకు, పార్టీ శ్రేణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 1..2...3... ఛీఛీ 4వ సారీ తగలెట్టేశారు !!

మొదటి పేజీ తరువాయి

దొంగ బిల్లులకు కారకుడైన డిఈ రాంప్రసాద్, ఇంచార్జ్ ఏఈగా, డీఈ గా రెండు ఉద్యోగాలు వెలగబెట్టి రూ.10 కోట్ల వరకు బిల్లు చేసుకున్నారని అప్పట్లో పత్రికలు కోడై కూశాయ్. పాలకవర్గం సభ్యులు, సాక్షాత్ పార్లమెంట్ సభ్యుడు( అనంతపురం ఎంపీ) తలారి రంగయ్య కూడా కౌన్సిల్ సమావేశంలో ఉతికి ఆరేశారు. కమిషనర్‌కు తెలియకుండా డంపింగ్ యార్డ్‌లో యంత్రాలు ఏంటి? చెత్తను ఎరువు చేశారట ఎరువు ఎక్కడ? ఎన్ని టన్నులు చెత్త ఎన్ని టన్నుల ఎరువైంది సమాధానం చెప్పండని సూటిగా అప్పటి కమిషనర్ భాగ్యలక్ష్మిని వివరణ కోరారు. అయితే ఆమె విచారించి కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో అప్పుడు సమస్య సద్దుమణిగింది. ఆమె విచారించింది లేదు చర్యలు తీసుకున్నది లేదు, ఇప్పటికి కూడా ఆ డిఈ రాంప్రసాద్ ఇక్కడే నగరపాలకలో జీతం ఇస్తూ ఆయన మా వాడే అన్నట్లుగా నేటికీ పాలకవర్గంలోని కొందరు ముఖ్యులు వెనకేసుకొస్తున్నారు. ఇప్పటికీ ఆ డంపింగ్ యార్డ్ చెత్త దొంగ బిల్లుపై ఉన్నత స్థాయిలో విచారణ కూడా జరగాల్సిన తరుణంలో విష వాయువులను స్థానిక అనంత ప్రజలకు పంపిణీ చేసి చెత్తను బూడిద చేశారు. ఇక ఏ విచారణకు వస్తారో చూద్దాం అన్నట్లుగా పక్కా ప్రణాళికతో ఈ డంపింగ్ యార్డ్ లోని చెత్తను కాల్చినట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలకు ముసుగేశారా? లేక అందులో ఉన్న సమాచారం తొలగించారా? అసలు సిసి కెమెరాలను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు. అన్న అనుమానాలు అనంత ప్రజలకు కలుగుతున్నాయి. ఏదేమైనా పదేపదే ఇప్పటికి నాలుగో సారి డంపింగ్ యార్డ్ లోని చెత్తను తగలడుతున్న, ఇంకా ఇంకా తగలెట్టాండి మీరు ఎంత తగలెడితే మాకు అంత ప్రయోజనం అన్నట్లుగా బాహాటంగానే ఇక్కడ ఏదో అనంత రహ స్యం దాగి ఉందని తెలిసింది. ఏంటి ఆ రహస్యం.. మొత్తం వివరాలను ఆధారాలతో పాటు మేజర్ న్యూస్ మరో సంచికలో వివరించే ప్రయత్నం చేస్తుంది.

# ఉరవకొండ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై ప్రణయ్ రెడ్డి

### పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి వైఎస్సార్సీపీ కట్టుబడి ఉందని పార్టీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉరవకొండ పట్టణంలోని 10, 11వ వార్డులు శివరామిరెడ్డి కాలనీలో రూ.10 లక్షలు ఎఫ్ఎఫ్ సి, మండల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, త్రాగునీటి పైపులైన్ నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులతో యువనేత శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తమ నాయకులు విశ్వేశ్వరరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో పట్టణంతో పాటు పలు గ్రామాల్లో రోడ్లు, పైపులైన్లు నిర్మించామని చెప్పారు. మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, ఎంపీటీసీ డి. వన్నూర్ సాబ్, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేశులు, ఆసిఫ్, కొత్తపల్లి హరినాథ్, శంకర్, గట్టు ఎర్రి స్వామి, బాలాజీ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణ చర్యలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి

దానిపై ఫీడ్బ్యాక్ అందించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట షెడ్ నెట్స్, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్త చర్యలు చేసుకోవాలనే అంశంపై టీవీలలో, ఆల్ ఇండియా రేడియో ద్వారా ప్రజలకు సూచనలు తెలియజేయాలన్నారు. పిల్లలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను, తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యార్థులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. ఎండలు పెరిగిపోతున్న సమయంలో అన్ని రకాల చిన్నపాటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎస్డిసి ఆనంద్, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, డిఇఓ వరలక్ష్మి, మున్సిపల్ ఆర్డీ పివిఎస్ఎన్ మూర్తి, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు ఇలాగే కొనసాగాలంటే వైసీపీకి ఓటేయండి - మెట్టు విశ్వనాథరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఓఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు ఇలాగే కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డికి ఓటేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందని మరొకసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి మరియు రాయదుర్గం శాసన సభ్యులుగా మెట్టు గోవిందరెడ్డిని ఆశీర్వదించాలని మెట్టు తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి ప్రజలను అభ్యర్థించాడు. కనేకల్ మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలో మంగళవారం ఇంటింటికి మెట్టు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేసి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ఇంటి ఇంటింటికి మెట్టు కార్యక్రమం తో ప్రతి ఇల్లు తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ పథకాలు అన్యాయా లేదా అని ఆరా తీశారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం కోసం మీరంతా ఓటు వేయాలని అభ్యర్థించాడు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ మహేశ్వరి, భాస్కర్ రెడ్డి, టౌన్ కానీ కేశవరెడ్డి, రూరల్ బ్యాంక్ అధ్యక్షులు తిమ్మప్ప చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## సురేంద్రబాబు నేతృత్వంలో
# టిడిపిలో భారీ చేరికలు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** సురేంద్రబాబు నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు మొదలయ్యాయి. రాష్ట్రానికి చంద్రబాబు కళ్యాణదుర్గానికి సురేంద్రబాబు నాయకత్వం కావాలని అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున కోరుకుంటున్నారని దీనితో వందల వేల సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలోకి వలసలు పెరిగాయని పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. ఇందులో భాగంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని సెట్టూరు మండలం ఎర్ర బోరేపల్లి గ్రామం నుంచి 24 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి సాధించాలంటే సురేంద్రబాబు నాయకత్వాన్ని తాము బలపరుస్తున్నామని పెద్ద ఎత్తున వారు ఆయనకు జేజేలు పలికారు. ఆయనతోనే తమ పయనం అంటూ వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని శక్తి వంచన లేకుండా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అందరికీ ఉపాధి కల్పించేలా
# ఉన్నత విద్యలో మార్పులు

మొదటి పేజీ తరువాయి



పొందాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం విద్యార్థిని తరగతి విద్యకే పరిమితం చేయకుండా పరిశ్రమతో అనుసంధానం చేయడం ద్వారా వారికి మెరుగైన జీవనోపాధిని కల్పించే ఉద్దేశంతో ఉన్నత విద్య ముందుకెళ్తోందని తెలియజేశారు. అధ్యాపకులు కూడా ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను అధికమించి మెరుగైన బోధన చేయాల్సిన అవసరం ఉందని,ఇందుకోసం అధ్యాపకులను అనేకమా ర్గలలో శిక్షణ కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. స్వీయ అవగాహన, స్వీయ నిర్వహణ, సామాజిక సంబంధాలు, సామాజిక నిర్వహణ అనేవి వ్యక్తి అభివృద్ధిలో ఎంతో కీలకమైన పాత్రను పోషిస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. శారీరక ధృఢత్వమే కాకుండా మానసికంగా కూడా నిరంతరం హెచ్చరికగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఎంత సాయికి ఎదిగినా విద్యను నేర్పిన అధ్యాపకులను, విద్యాసంస్థను మరువకూడదని తెలిపారు. విద్యలో షార్ట్ కట్స్ పనికిరావని సరైన ప్రయత్నంతోనే అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని, నిర్దిష్టమైన గమ్యస్థానం చేరువ అవుతుందన్నారు. మన వైఫల్యాలకు ఇతరులను నిందించకుండ, పరిష్కారం మార్గాలను అన్వేషించుకోవాలని సూచించారు. ఎస్కే యూనివర్సిటీ వీసీ ఆచార్య హుస్సేన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కీలక ఉపన్యాసం చేశారు. ఎందరో మేధావులను తయారుచేసిన విద్యాసంస్థ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులు చదువుకోవడం ఎంతో అదృష్టం అని తెలిపారు. క్రమశిక్షణ, సరైన వైఖరి, కష్టపడే తత్వం ఎవరినైనా ఉన్న స్థాయికి తీసుకెళ్తాయని తెలియజేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధిని పొందడానికి ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈకోవ లో పోటీ ప్రపంచానికి అనుగుణంగా సాంకేతికను మెరుగుపరుస్తూ ఉపాధి నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థి మీ భవిష్యత్తుకు సరైన పునాదిని వేసుకోవాలని, తద్వారా సమాజంలో ఉన్న స్థాయికి చేరుకుని, తల్లిదండ్రులకు, విద్యను బోధించిన అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే సరైన మార్గంలో నడుస్తూ సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రోబో స్టూడెంట్స్ గా అభివృద్ధి చెందాల్సిన సమయం ఆసన్నమైందని తెలియజేశారు. అనంతరం 2022-23లో యూజీ, పీజీ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు బంగారు పతకాలు, డిగ్రీ పత్రాలను కమిషనర్ పోలా భాస్కర్, వీసీ హుస్సేన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఓ తులసి, ఆర్జెడి నాగలింగారెడ్డి, ఎస్కే యూనివర్శిటీ సీఓఈ కృష్ణా నాయక్, చలపతి, చంద్రశేఖర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు
# అన్ని విధాలా సన్నద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** ఎన్నికల కమీషన్ సూచనలను పాటించి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని విధాలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓలు, డిఎస్పీలు, ఏఆర్ఓలు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరియు ఈడిటిలతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణమైనా వచ్చే అవకాశం ఉన్నందున ఎన్నికల కోసం సర్వం సన్నద్ధంగా ఉండాలన్నారు. అసెంబ్లీ స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆర్ఓలను ఆదేశించడం జరిగిందని, ఎక్కడైనా పెండింగ్ ఉన్నా వెంటనే సమావేశాలు నిర్వహించాలన్నారు. ఎన్నికలను మానిటర్ చేయడానికి జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎంసిసి, ఈఎస్ఎంఎస్, సీవిజిల్, తదితర వాటి నుంచి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ, రాప్తాడు నియోజకవర్గాల పరిధిలో అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో అధికారులతో సమన్వయం ఉండాలన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి ఎలాంటి సమస్యలు వస్తాయనేది ప్రతిరోజు రిపోర్టులను అందజేయాలన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి, చిత్రదుర్గ, తుమకూరు జిల్లాల కలెక్టర్ లు, ఎస్పీలు, అధికారులతో అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవలసిన చర్యలపై గూగుల్ మీట్ ద్వారా సమావేశాలు నిర్వహించి చర్చించడం జరిగిందన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల బలోపేతంపై సమన్వయం అవసరమన్నారు. రౌడీషీటర్లను సైతం గుర్తించి ఎన్నికలు సజావుగా నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు నేపథ్యంలో అధికారులు, పోలీసుల మధ్య సమన్వయం అత్యంత కీలకమన్నారు. క్షేత్రస్థాయిలో, గ్రామ, మండల స్థాయిలో కూడా అధికారుల మధ్య ప్రతి రోజు సమన్వయం ఉండాలన్నారు. జిల్లాలో స్టాటిక్, డైనమిక్ చెక్పోస్టులు నడుస్తున్నాయని, అక్కడ సీజర్స్ ముఖ్యమన్నారు. క్రిటికల్, వల్నరబుల్ ప్రాంతాల్లో విలేజ్ అసెస్మెంట్ రిపోర్టు తీసుకోవాలన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఐఓ రవిశంకర్, ఆర్ఓలు, డిఎస్పీలు, ఏఆర్ఓలు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరియు ఈడిటిలు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా
# అభివృద్ధి చేసి చూపిస్తా

### కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

### గుడ్ మార్నింగ్ వాక్ పేరుతో పట్టణ ప్రజలను ఆకట్టుకుంటున్న అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మారుమూల ప్రాంతంలో ఉండి వెనకబడి ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి కోసం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నాకు కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారని ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపించి నిరూపిస్తానని కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పట్టణ ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. పట్టణంలో గుడ్ మార్నింగ్ వాక్ పేరుతో తెల్లవారు ఉదయం నుంచే పట్టణంలో నీ టీ స్టాల్స్ చిరు హోటలలో పలు ప్రాంతాల్లో ప్రజలతో ఎంతో సన్నితంగా ఆప్యాయతతో పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ వారి వద్ద నుంచి పలు సమస్యలు వాటి పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ పట్టణ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. ఈ సందర్భంలో పట్టణంలోని మున్సిపల్ కార్మికుల సమస్యలు అడుగుతూ తమ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కార్మికుల డిమాండ్లతో కూడిన పలు సమస్యలను తీరుస్తానంటూ మున్సిపల్ కార్మికులకు భరోసానిస్తూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా తమ వంతుగా సహాయ సహకారాలు అందించి గెలిపించాలని ఈ సందర్భంగా కార్మికులను కోరారు. పట్టణంలోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను తీరుస్తానంటూ పలు కాలనీవాసులకు టీ స్టాల్స్ వద్ద వారితో మాట్లాడుతూ భరోసా కల్పించారు. అందుకుగాను కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ఈ సందర్భంగా అమలినేని సురేంద్రబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కళ్యాణదుర్గం లోని పలు సామాజిక వర్గాలకు చెందిన కుల సంఘాల నాయకులు కార్యకర్తలతో ఇష్టాగోష్టి సమావేశాలు ఏర్పాటు చేసి ఆత్మీయ పలకరింపులు ఆత్మీయ సమావేశం కార్యక్రమాలు ఏర్పాటు చేసి పలు సామాజిక వర్గాల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేస్తానని సురేంద్రబాబు వారికి అభయం ఇచ్చారు. ఆయా సామాజిక వర్గాలకు అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా అమలినేని వారికి తెలియజేస్తూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ సంఘాల నాయకులను కోరారు. ఈ సందర్భంలో ఆయా సామాజిక వర్గాల సంగాల నాయకులు ఆమిలినేని ఆత్మీయ సమ్మేళనంతో సందర్భంలో పూలమాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ గుడ్ మార్నింగ్ వాక్కుతో ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఆయా సందర్భాల్లో పట్టణంలోని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రేవన్నను ఆత్మీయ పలకరింపుతో అక్కడున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సురేంద్రబాబును ఆత్మీయంగా పలకరించారు.

## బలిజల అభ్యున్నతికి కృషి చేస్తా

మొదటి పేజీ తరువాయి



అని తెలియజేశారు. బలిజల అభ్యున్నతికి తాను అండగా నిలుస్తానని తెలిపారు. వారు తమ మద్దతును తనకు అందించాలని కోరారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో బలిజలు అధిక సంఖ్యలో ఉన్నా రని తనకి అనంతపురంలో బలిజలు ఆత్మీయులు పెద్ద సంఖ్యలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. వారి తోడ్పాటుతోనే తాను ఉన్నతిగా వెలిగానని తెలియజేశారు. వారి సహకారంతో తాను మరింత అభ్యున్న తిని సాధిం చేందుకు వారి సహకారం అవసరమని తెలియజేశారు. ఈ సందర్భంగా బలిజలతో ఆత్మీయంగా మాట్లాడి వారితో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ సచివాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సుబ్బరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో నిర్వహించిన కార్యక్రమాలు 1) అన్ని సంక్షేమ పథకాల అమలు 2) వాహన మిత్ర, జగనన్న తోడు, అమ్మ ఒడి, వైఎస్సార్ కళ్యాణ మస్తు 3) ఇబిసి నేస్తం క్రింద లబ్దిదారులతో ఇకేవైసి చేయించుట 4) వైఎస్సార్ చేయూత పథకం క్రింద హెచ్సిఎం లేఖల పంపిణీ మరియు తదితర అంశాలపై సమీక్షా సమావేశంను ఎంపిడివో సుబ్బ రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఆంజనేయులు, సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు హరిత, దేవేంద్ర, నాగ జ్యోతి, దస్తగిరి, హేమంత్, వెంకట నారాయణ, అమర్నాథ్, సాయిరాం, సాయి శ్రీ, రామ మోహన్, శివ రుద్ర, పాల్గొనడం జరిగినది.

## ఆర్యవైశ్యులు, వ్యాపారుల సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట

### – ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుప్పం ప్రసాద్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు, వ్యాపారుల సంక్షేమానికి సీఎం జగనే పెద్దపీట వేశారని ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్, వాణిజ్య విభాగపు రాష్ట్ర అధ్యక్షులు కుప్పం ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో ఆయన జిల్లా నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అధికారంలోకి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నవంబర్ 1న అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తుగా జరుపుకోవాలని తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి నవంబర్ 1 నే ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకునేందుకు జీవో ఇచ్చారని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ,వర్ధంతి రెండు కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇచ్చారని కొనియాడారు. చంద్రబాబు హయాంలో ఆర్య వైశ్యులు, వ్యాపారులకు మేలు చేసింది ఏమీ లేదని తెలిపారు. చంద్రబాబుకు ఆర్యవైశ్యులు అంటే కోపమని తెలిపారు. సీఎం జగన్ ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, దేవాలయాల కమిటీ సభ్యుల్లో కూడా అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లోను ఆర్యవైశ్యులు, వ్యాపారులందరూ జగన్ వెంటే నడుస్తారని, మళ్లీ ఎన్నికల్లోను సీఎం జగన్ ని ముఖ్యమంత్రిగా గెలిచేందుకు శక్తివంతం లేకుండా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు పాలాక్షి రెడ్డి, సతీష్, మధు పాల్గొన్నారు.



## దిగువ గువ్వలపల్లి గ్రామానికి దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే

అమడగూరు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని దిగువ గువ్వలపల్లి గ్రామంలో గత కొన్నే ళ్లుగా త్రాగునీటి సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయంపై స్థానిక వైసీపీ నాయకులు పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కి తాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకె ళ్లగా... ఎమ్మెల్యే స్పందించి దిగువ గువ్వల పల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లు గా మరమ్మతకు నోచుకున్న చేతిపం పుకు పూర్తిగా పాడై పోయిన చేతిపంపును దాదాపు 30 వేల రూపాయలు విలువ చేసే సామాగ్రిని స్థానిక కార్యాలయంలో ఉన్న సామాగ్రిని అందజేసి వెంటనే చేతి పంపుకు అమర్చడంతో గ్రామం లో నెలకొన్న త్రాగునీటి సమస్య తిరిందని గ్రామస్తుల హర్షం వ్యక్తం చేశారు. గ్రామం లో గత కొన్నేళ్లుగా త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడేవా రమని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మా తాగు నీటి కష్టాలను గుర్తించి ఎన్నో ఏళుగా పాడైపో యిన చేతిపంపును మరమ్మతు చేయడం తో చేతిపంపులు పుష్కలంగా నీరు వస్తున్నాయని గ్రా మస్తులు తెలిపారు. నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి గ్రామస్తుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## 17న మూర్ఛవ్యాధి వైద్య శిబిరం ఏర్పాటు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17న, ఆదివారం మూర్ఛవ్యాధి వైద్య శిబిరం(ఫిట్స్ క్యాంప్)ను నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ రామకృష్ణ,జెవివి నగర అధ్యక్షులు రామిరెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని టవర్ క్లాక్ వద్ద గల జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో ఉదయం 6గంలకు వైద్య శిబిరం ప్రారంభమవుతుందని,విజయవాడ నుంచి ప్రముఖ న్యూరాలజిస్ట్ డా శివన్నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని వారు తెలిపారు. ఎటువంటి ప్రవేశ రుసుము ఉండదని చాలా తక్కువ మొత్తానికె మందులు ఇవ్వడం జరుగుతుందని,జిల్లాలోని మూర్ఛవ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డాక్టర్లు ఇచ్చే సలహాలు పాటించాలని వారు కోరారు.

## ఖాద్రి నరసింహుడి హుండీ లెక్కింపు..

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీమతి ఖాద్రి లక్ష్మీనరసిం హస్వామి హుండీ ఆదాయాన్ని మంగళ వారం ఆలయ ఈ ఓ శ్రీనివాస రెడ్డి , ఆలయ ఈ ఓ గోపాలకృష్ణ ల ఆధ్వర్యంలో ఆలే సిబ్బంది, అధికారులు హుండీ లెక్కింపు చేపట్టారు. 60 రోజులకు గాను రూ.78.71 లక్షల ఆదాయంతో పాటు విదేశీ కరెన్సీ వచ్చినట్లు తెలిపారు. కార్య క్రమంలో పర్యవేక్షకులు నరసింహ రాజు ఆలయ సిబ్బంది కెనరా బ్యాంక్ మేనేజర్, సిబ్బంది, బస్తా భక్తులు పాల్గొన్నారు.



# సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ మండ లం లోని మల్లయ్యగారిపల్లి నుండి కారెడ్డి పల్లి వయా కొత్తపల్లి వరకు రూ. 1.20 కోట్లతో నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును కదిరి శాసన సభ్యులు డాక్టర్ పివి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నేడు 100 సంవత్సరాలు మన్నిక కలిగిన సిమెం ట్ కాంక్రీట్ రోడ్డును నిర్మించుకొని ప్రారంభిం చుకుంటున్నామన్నారు. దశాబ్దాల కాలం నుండి ఏమాత్రం అభివృద్ధికి నోచుకోన టువంటి గ్రామాలకు నియోజకవర్గ వ్యాప్తంగా 135కు పైగా గ్రామాలకు అప్రోచ్ రోడ్లను నిర్మించి ప్రజలకు అందుబాటు లోకి తీసుకొచ్చామన్నారు. తద్వారా ప్రజలకు అత్యవసర సేవలను (108, 104 వాహనాలను) చేరువ చేశామన్నారు. కులం మతం వర్గం పార్టీ అన్న బేధం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తూ గ్రామ సచివాలయ వ్యవస్థలు వాలంటీర్ వ్యవస్థల ద్వారా లబ్ధిదారుని ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అందజేయడం జరుగుతున్న దన్నారు. వీటన్నిటిని చూసి ఓర్వలేని కొందరు దుష్టులు జగనన్న పై బురద చల్లే కార్యక్ర మాలు చేస్తున్నారన్నారు. మన్నికలో ఎటువంటి రాజీపడ కుండా మంచి రోడ్డున నిర్మించిన కాంట్రాక్టర్ ను, అందుకు సకరిం చిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి,ఇతర నాయకులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు..

అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఎల్ ఎం ఉమా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తన ఛాంబర్లో కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆమె మాట్లాడుతూ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగు జాడల్లోనే ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తూ ప్రజల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపడుతూ ముందుకెళున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం మోహన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు



## మాతృ, శిశు మరణాలు నివారించండి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి. డా ఈ బి దేవి అధ్యక్షతన జిల్లా యందు గత మాసంలో జరిగిన శిశు మరణాలు గురించి సంబంధిత డాక్టర్స్ , పారామెడికల్ సిబ్బందితో శిశు మరణాలు జరగడానికి గల కారణాలు పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ. డా ఈ బి దేవి మాట్లాడుతూ మాతృ మరణాలు ,శిశు మరణాలు జరగకుండా అరికట్ట వలసిన కర్తవ్యం మన వైద్య సిబ్బందిపై ఉన్నదని శిశు మరణాలు జరగ కుండావుండాలంటే. బరువు తక్కువ తో శిశువులు జన్మించకుండా తల్లి గర్భం దాల్చిన ది మొదలు. తగు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అలాగే వైద్య సిబ్బంధి ప్రభుత్వ పరంగా ఉన్న వైద్య సదుపాయాలు అవసర మైన వారికీ అందించాలని ఆదేశించారు. మాతృ మరణాలు శిశు మరణాలు ఎక్కువగా జరిగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డా యుగంధర్.జిల్లా వ్యాధి నిరోధక అధికారి, డా శంకర్ నారాయణ. లక్ష్మన్న. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో శ్రీకృష్ణదేవరాయలు కళ్యాణ మండపం నిర్మించేందుకు రూ 10 లక్షల విరాళాన్ని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అందజేశారు. బలిజ ఆత్మీయ సమావేశం నిర్వహించిన ఆయన వారి కోరిక మేరకు కళ్యాణ మండపానికి తన వంతు విరాళాన్ని అందజేశారు.



## రైతును పరామర్శించిన పల్లె

### – రైతును ఆదుకోవాలని తహశీల్దర్ను కోరిన మాజీ మంత్రి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం లోని రామిరెడ్డి పల్లికి చెందిన టీడీపీ కార్యకర్త రమణ తల్లి నర్సమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామ ర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రమణ కుటుంబా నికి రూ.5000 ఆర్థిక సాయం అందించారు.అలాగే ఇనగలూరు చెందిన టిడిపి కార్య కర్త శబరిష్ నాయుడు పొలంలో గుర్తుతెలి యని వ్యక్తులు పంట కు డ్రిప్పుకు నిప్పు పెట్టడంతో సుమారు రెండు ఎకరాల్లో సాగు చేసిన కొర్ర పంట, వ్యవసాయ మోటారు, విద్యుత్ వైర్లు, డ్రిప్పు పరికరాలు కాలిపో యాయి. సుమారు 3 లక్షల వరకు నష్టం జరిగినట్టు బాధిత రైతు శబరిష్ నాయు డు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి వివరించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బాధి త కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవా లని జరిగిన పంట నష్టపరిహారాన్ని అంచ నా వేసి రైతును ఆదుకోవాలని ఫోన్ ద్వారా తాహాసిల్దార్ కు మాజీ మంత్రి సూచించారు. మాజీ మంత్రి తో పాటు మండల కన్వీ నర్ జయ చంద్ర ,మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి ,జాకీర్ ,గంగాధర్ , కొండే ఈశ్వరయ్య జయ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయం: సామకోటి..

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మున్సిపల్ జిల్లా కేంద్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫేస్టోలోని అంశాలపై ప్రజల్లో చైతన్యం చేసేందుకు కృషి చేస్తామని,రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, ఈ మేనిఫెస్టో తో వైయస్సార్ సిపి ప్రభుత్వం బంగాళాఖాతంలో కలిసిపోతుందని అనంతరం బిజెపి జనసేన టిడిపి కలయికతో మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని రాబోయే ఎన్నికలలో అఖండ మెజారిటీతో గెలిపించి వారిని ముఖ్య మంత్రి చేయడమే ధ్యేయంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రాముడు, రామకృష్ణ, నారాయణస్వామి, భాష, బాలాజీ, హరిప్రసాద్,అంజి నాయుడు,రమణ తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇంటి పట్టాలు ఇవ్వడమే ధ్యేయం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అర్హతగల పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వడమే ప్రభుత్వము యొక్క ముఖ్య లక్ష్యము అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ కాలేజీ క్రీడా మైదానంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లోనే ఏ ప్రభుత్వము చేయని ప్రభుత్వ సంక్షేమ పథకాలను నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు పరచడం ప్రజల యొక్క అదృష్టమని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం ధర్మవరంలో 13,350 మందికి ఇంటి పట్టాలు ఇవ్వగా, 6,546 మంది రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. నా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలను కూడా పొందడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా నియోజకవర్గ ప్రజలు మరోసారి జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు మీ ఆశీస్సులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ లు షమీం బేగం, వేముల జయరామిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లు, పట్టణ వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ ఆనంద్ కుమార్, శివ, ఈఈ సత్యనారాయణ, శానిటరీ సెక్షన్, సచివాలయ ఉద్యోగులు, వార్డు ఇన్చార్జులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

**-మూడు పార్టీల పొత్తుతో వణుకుతున్న తాడేపల్లి పిల్లి**
**-రేపటి నుండి ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారభిస్తున్నాం -**
**-పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పెనుకొండ మండల తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని టిడిపి, బిజెపి, జనసేన మూడు పార్టీల పొత్తుతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి భయం పట్టుకుందని, చంద్రబాబు నాయుడు విజన్ వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందిందని మళ్లీ మన ప్రాంతానికి కియా లాంటి పరిశ్రమలు మరిన్ని రావాలన్నా గొల్లపల్లి రిజర్వాయర్ లాంటి ప్రాజెక్టులు మరిన్ని రావాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని అందరూ కలిసికట్టుగా పనిచేసే పెనుకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు. అదేవిధంగా రేపటి రోజున ఎన్నికల ప్రచార కార్యక్రమం పెనుకొండ మండలంలోని మునిమడుగు గ్రామం నుండి ప్రారంభమవుతుందని కావున పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉషశ్రీ చరణ్ గెలుపునకు కృషి చేయండి



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలం చోలేమరి గ్రామములో వైస్సార్సీపీ లో గతంలో చాలా చురుకుగా పనిచేసి పార్టీ విజయానికి కష్టపడిన గ్రామ కార్యకర్తలు, నాయకులు ప్రస్తుతము స్థబ్ధతగా ఉన్న మాజీ సర్పంచు అప్పి రెడ్డి శీనప్ప తిప్పన్న, రాజప్ప లను కలసి వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుని విషముపై పెనుకొండ నియోజకవర్గం సమన్వయ కర్త, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖా మంత్రి శ్రీ ఉషశ్రీ చరణ్ దృష్టి కి తీసుకెళ్లి మీ సమస్యలు పరిష్కరిస్తాము. మీరు పార్టీకి పనిచేయాలని నచ్చ చెప్పడంతో వారు తమ సమ్మతిని తెలియజేసి ఉషమ్మ గెలుపుకు తమ వంతు కష్టపడి పని చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమములో యం.పి.పి చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర స్టేట్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, పెనుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, కన్వీనర్ బోయ తిమ్మయ్య, కోప్షన్ మెంబెర్ షఫి ఉల్లా, బుదిపల్లి రామచంద్రా రెడ్డి,స్థానిక యం.పి.టి.సి. సదా శివారెడ్డి, ఉప్పర వెంకటేసులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక పాఠశాల పోలింగ్ బూత్ ను జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు పరిశీలించారు. పోలింగ్ సరళికి సంబంధించి అవసరమైన సదుపాయాలు తగు జాగ్రత్తలను మండల స్థాయి అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఎస్పీ బాబీ జాన్ సైరా, మండల స్థాయి అధికారులు డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ ఖాజా మొయిద్దీన్, వీఆర్వో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సోమందేపల్లిలో పోలీసు కవాతు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రమైన సోమం దేపల్లిలో మంగళవారం సా యంత్రం బీఎస్ఎఫ్ బల గాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ యుగంధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామంలో భద్రత సిబ్బంది కలియ తిరిగి మార్చ్ ఫాస్ట్ చేపట్టారు. ఎస్ఐ విజయ్ కుమార్, ఏఎస్ఐ మురళి పాల్గొన్నారు.

## 16న జాతీయ మెగా లోక్ అదాలత్

**- సీనియర్ సివిల్ జడ్జ్ అండ్ చైర్మన్ గీతావాణి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని సీనియర్ జూనియర్ సివిల్ కోర్టుల నందు ఈ నెల 16న జాతీయ మెగా లోక్ అదాలత్ను నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ చర్చ్ అండ్ చైర్మన్ గీతా వాణి పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ లోకదాలత్ ఏపీ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ-అమరావతి వారి ఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పోలీసులు, కచ్చిదారులు, న్యాయవాదులు, బ్యాంకు రుణం పెండింగ్ లో ఉన్నవారు, ఈ అవకాశాన్ని వినియో గించుకొని రాజీకు తగ్గ సివిల్ క్రిమినల్, ఎక్సైజ్ కేసులు పరిష్కరించుకోవాలని వారు తెలిపారు. రాజీమార్గమే రాజమార్గమని కూడా తెలిపారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని శాంతినగర్ లో గల విశ్వదీప సేవా సంఘంలో ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సంఘం వ్యవస్థాపకులు కోళ్లమొరం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ శిక్షణ కార్యక్రమం కీర్తిశేషులు కోళ్ల మొరం సంజీవరెడ్డి, కీర్తిశేషులు నారాయ ణమ్మల జ్ఞాపకార్థకంగా గత 12 సంవత్సరాల నుండి ఈ శిక్షణ ఇస్తున్నందునకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఉపాధి కూడా కల్పిస్తున్నట్లు కూడా వారు తెలిపారు. ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ యందు డి సి ఏ, అడ్వాన్స్ ఎమ్మెస్ ఆఫీస్, సి లాంగ్వేజ్, టాలీ ఫోటో షాప్, తెలుగు హిందీ టైపింగ్ కోర్సులు కూడా నేర్పించబడునని తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ఈనెల 17వ తేదీ నుండి జరుగుతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు నిరుద్యోగులు సేవ సంఘం కార్యాలయం నందు పేరు నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవలసినదిగా వారు తెలిపారు.

## ఎస్పివిఎం డిగ్రీ కళాశాలలో రక్తదానం శిబిరం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్పివిఎం డిగ్రీ కళాశాల మరియు శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాలల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల సహ కారంతో నిర్వహించిన రక్తదానం శిబిరంలో డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, ఐటిఐ కళాశాల విద్యార్థులు, గవర్నమెంట్ స్కూల్ టీచర్స్, చైతన్య స్కూల్ టీచర్స్ దాదాపు 42మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం, అరవింద్, ఎన్ఎస్ఎస్ పిఓలు ఆజాద్, రఘునాథ రెడ్డి, బాల మోహన్, రామచంద్ర వెంకటేష్, టీచర్స్ గోపాల్, అశోక్, చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి, గంగాధర్, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ రవి కుమార్, సత్య సాయి జిల్లా కోఆర్డినేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజు ఎన్నికల ప్రచారం



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండల పరిధిలోని తాడంగిపల్లి, మోపర్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకు మద్దతుగా వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను అఖండ మెజార్టీతో గెలిపించి, మళ్ళీ నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ నాయుడు, చంద్రమౌళి, వెంకట్రాంరెడ్డి, చెన్నకేశవులు, తిరుపాల్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి చేరిన 30 వైసీపీ కుటుంబాలు

**- ఆహ్వానించిన పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్** : సోమందేపల్లి మండల కేంద్రం పరిధిలోని ఎస్సీ కాలనీ, ఓల్డ్ టౌన్, మరియు శివానగర్ నుండి తెలుగుదేశం పార్టీలోకి 30 వైసీపీ కుటుంబాలు చేశారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ వారిని టిడిపి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



# ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వైసీపీ 14వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కార్యాలయంలో పట్టణ వైఎస్ఆర్సిపి నాయ కులు కేక్



కట్ చేసి సంబరాలు చేసుకు న్నారు. నాయకులు మాట్లాడు తూ కార్యకర్తల కష్టంతో పుట్టి రాజకీయాలకు కొత్త నిర్వచనం చెబు తూ విశ్వసనీయత కలిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, ముఖ్య మంత్రి జగనన్నను మరోసారి ఆదరించా లని, తండ్రి ఆశయా లతో పాటు సంక్షే మాన్ని కొనసాగిస్తున్న సీఎం జగనన్నకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజాదరణ పెరుగు తోందన్నారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్, హిం దూపురం పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మ లను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి మేమందరం కృషి చేస్తాం. ప్రతిపక్ష నాయకులు చెబుతున్న మాయమాటలకు మోసపోకుండా జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సమన్వయకర్త ఇస్మా యిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాష, వైఎస్ఆర్సిపి నాయకులు పరికి సాధిక్ భాష, సాదత్ అలీ ఖాన్ మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా యూసీమస్ అబాకస్ బహుమతుల ప్రదానం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోఆర్ఎస్ రోడ్డు నందు ఉన్న యూసీమస్ అబాకస్ రెండవ ఇంట ర్నల్ కాంపిటీషన్ కదిరి షాలిమార్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిం చి, బహుమతుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా శ్రీకాంత్ ఏపీ స్టేట్ యూసీ మస్ ఆపరేషన్ హెడ్ , ఏ .మాలిక్ భాష సీఎంవో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, యు. రవికుమార్ ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ కదిరి విచ్చేసి పిల్లలకు బహుమతులను అందజేశారు. ఆర్ఎస్ రోడ్డు కదిరి నందు ఉన్న యుసిమస్ ఫ్రాంచైస్ డైరెక్టర్ షేక్ సాఫియా భాను ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ అబాకస్ వలన పిల్లల మెంటల్ అబిలిటీ, స్కిల్ ఇంప్రూవ్మెంట్, కాంపిటీషన్స్ స్పిరిట్, టైమ్ సేవింగ్ మొదలగునవి ఇంప్రూవ్ చేసుకోవచ్చని తెలిపారు . యూ సీమసీ అబాకస్ అను నది ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్ కలిగి ఉన్న అబాకస్. ఇది పిల్లల యొక్క భవిష్యత్తు నందు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్ర దం చేశారు. ఇటు వంటి అబాకస్ కదిరినందు ఉండడం గర్వించదగినదని పిల్లల తల్లిదండ్రులు డైరెక్టర్ షేక్ సాఫియా భాను ని అభినందించారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

నల్లమాడ, మేజర్ న్యూస్ : కదిరి మండలం లోని యాకాల చెరువుపల్లె గ్రామానికి చెందిన హుసేనప్ప చాలా నిరుపేద కుటుంబానికి చెందిన వాడు.ఈ విషయాన్ని తెలుసుకున్న నల్లమాడ మండలంలోని రెడ్డిపల్లి పంచా యతీ తిప్పయ్యగారిపల్లికి చెందిన షేక్ దస్తగిరి భాష పుట్టపర్తి నియోజకవర్గ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఏదో ఒక విధంగా హుస్సేన ప్ప



కుటుంబాన్ని ఎన్నో రోజుల నుంచి ఆదుకోవాలనే దృఢ సంక ల్పంతో మంగళవారం హుస్సేనప్ప ఇంటికి వెళ్లి నిత్యావసర సరుకులు,బియ్యం, దుస్తులు, వీటితో పాటు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా షేక్ దస్తగిరి భాష మాట్లాడుతూ ఇంకా దాతలు ఎవరైనా ముందుకొచ్చి ఈ నిరు పేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తాం

కదిరి, మేజర్ న్యూస్ : హిందూపురం పార్లమెంట్, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి మైనార్టీ మోర్చా కృషి చేస్తుందని మైనార్టీ మోర్చా నాయకులు బార్ ఇంతియాజ్ మహమ్మద్, మైనుద్దీన్ లు తెలిపారు. మంగళవారం వారు మీడియాతో మాట్లా డుతూ కదిరి నియోజవర్గ హిందూపూర్ పార్ల మెంట్ ఉమ్మడి అభ్య ర్థిగా ఎవరికి వచ్చినా కూడా భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా పూర్తి స్థాయి లో సహాయ సహకా రాలు అందిస్తామ న్నారు. ఈ సందర్భం గా తెలియజేయడం జరిగింది అదేవిధంగా హిందూపూర్ పార్ల మెంట్ ఎంపీగా భారతీ య జనతా పార్టీ అభ్యర్థి గెలుపుని కృషిచేసి ఎంపీగా గెలిపించి కేంద్ర ప్రభు త్వానికి, నరేంద్ర మోడీ కి కానుకగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. గత హిందూపూర్ పార్ల మెంట్ లో ఎంపీలు ఎంతోమంది వచ్చారనీ ఏ ఒక్కరి కూడా అభి వృద్ధి చెందినటువంటి సందర్భాలు లేని పరిస్థి తులు చూసాము కాబట్టి ఈ సారి హిందూ పూర్ పార్ల మెంట్లో మైనార్టీ ముస్లి




మ్ల నాలుగు లక్షల ఓట్లు ఉన్నాయి. కాషా య జెండా ఎగరే స్తా మని భారతీ య జనతా పార్టీ ధీమా వ్యక్తం చేశారు.

# అగళిలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వైకాపా నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా బస్టాండ్ వద్ద ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా టపాకాయలు పేల్చుతూ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. వైయస్సార్ జిందాబాద్, జై జగన్, మేము సిద్ధం మా బూతు సిద్ధం అంటూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మహేంద్ర, స్టూడియో శ్రీనివాస్ లు మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ స్థాపించి ముఖ్యమం త్రిగా గెలుపొంది నిరుపేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈర లక్కప్ప, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలు, వాలం టీర్లు, గృహసారతులు సైనికుల్లా పనిచేసే జగనన్నను మరోసారి



ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆ ర్సిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, ఎంపీపీ రేణుక కామరాజు, సర్పంచులు కృష్ణ,సరస్వతీ వెంకటస్వామి, హనుమంతరాయప్ప,సన్న మ్మ రంగప్ప, ఎంపీటీసీ సతీష్, జె సి ఎస్ కన్వీనర్ శివన్న, వినయ్, చెన్నై గౌడ,రంగప్ప,లలితమ్మ, గంటే నాగరాజు, అక్లీమ్ సాబ్, షమీ సాబ్, సొసైటీ రామచంద్రప్ప, ఎన్ టి రంగనాథ్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పల్లె సమక్షంలో టిడిపిలోకి చేరిక

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇనగలూరు పంచా యతీ గొల్లపల్లి గ్రామా నికి చెందిన పలువురు మంగళవారం వైసీపీని వీడి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమ క్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. వీరికి ఆయన తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్న సూ పర్ సిక్స్ పథకాలు ప్రజలకు చేరువవుతాయని అందుకే పార్టీ పట్ల ముందుకొస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన పార్టీలో చేరిన వారిని అభినందిం చారు. తెదేపా అధికారంలోకి వస్తే రాబోవు రోజుల్లో ప్రజలందరికీ మంచి జరుగుతుందని చంద్రబాబు మీద, ఆయన నమ్మకం మీదనే ప్రతి ఒక్కరూ పార్టీని ఆదరిస్తు న్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారు ఇదే లక్ష్మీనారాయణ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గంగిరెడ్డి, చంద్ర నాయక్, పెయింటర్ వీరాంజనేయులు, అలాగే



బోడెద్దుల వారి పల్లికి చెందిన నాగ రాజు చేరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి, పిట్ట ఓబుల్ రెడ్డి, సర్పంచ్ శివశం కర్ రెడ్డి, మహబూబ్ బాషా గిరి, రవిచంద్ర కుమార్, రామకృష్ణ, ఫీట్ల సుధాకర, అబ్బు లు, చవట కిష్టయ్య, బిసి నాయకులు అంజనప్ప, ఓబుల్ రెడ్డి అంజన్ రెడ్డి తో పాటు పలువురు న్నారు.

# కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తా : శివారెడ్డి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పుట్టపర్తి నియోజకవర్గం అభ్యర్థిగా ఎన్నికల బరిలో పోటీ చేస్తానని మిద్ది శివ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రైవేట్ హోటల్ లో విలేకరులతో మాట్లాడుతూ గత 30 ఏళు ్లగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నాన న్నారు. ఒడిసి మండలం కొండకమర్లలో



బాల్యమంతా గడిపి గోరంట్లలో వేరుశనగ మిల్లు నడుపుతున్నా నన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తనకు మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. సుదీర్ఘకాలంగా పార్టీ కష్ట కాలంలో సైతం తాను పార్టీ నే నమ్ముకోని పనిచేస్తున్నామన్నారు. ఇటీవలనే పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు బయోడేటా సమర్పిం చామన్నారు. ఇటీవల అనంతపురం జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి తన వంతు కృషి చేశామన్నారు. తమ సేవలను పార్టీ గుర్తించి టికెట్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జయరాం రెడ్డి పాల్గొన్నారు.

# దొన్నికోటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాని గడప గడప కు ఆరోగ్యశ్రీ కార్యక్ర మాలను నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ఆరోగ్య విషయాలను గుర్తించి అవసరమైన వారికి మెరుగైన అందిం చేందుకు ప్రభు త్వం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పంచా యతీ సర్పంచ్ రాగినే ని సరస్వతి, డాక్టర్ గనే నాయక్ ఆధ్వర్యంలో ఈ ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు వారు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ద్వారా 250 మంది రోగులకు పరీక్షించి నట్లు వైద్య సిబ్బంది తెలిపారు వీరితోపాటు వైఎస్ఆర్ సీపీ నాయ కులు నాగరాజు నా యుడు పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, సిహెచ్



రామాంజనే యులు, ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయండి

## – ఉమ్మడి పార్టీల అభ్యర్థి సునీల్ కుమార్

మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా మన పొత్తుల పార్టీల కూట మికి ప్రజాధరణ అను హ్య స్పందన వస్తోందని భవిషత్ పొత్తుల పార్టీదే నని గుర్తెరిగి నియోజక వర్గంలో పార్టీ గెలుపే



ప్రధాన లక్ష్యంగా చేసుకుని పనిచేయాలని పార్టీ శ్రేణులకు అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్ దిశానిర్దేశం చేశారు. మంగళవారం పట్టణం లోని మిట్టబండ ఆంజ నేయ స్వామి ఆలయంలోని కమ్యూనిటి భవనం లో బూత్ కన్వీనర్లకు బాబు షూరిటి– భవిష్యత్తు గ్యారంటీ,సూపర్ సిక్స్ కిట్లను క్షేత్రస్థాయిలో ప్రజల దరిచేర్చి పార్టీ అధికా రంలోకి రాగానే అమలు చేయబోయే పథకాలను వివరిస్తూ ప్రజల మదిని చూరగొని ఓటు బ్యాంకు గా మలుచుకోవాలని సూచించారు. అనంతరం పార్టీ అధినేతలు నిర్దేశించి ఆదేశించి అందించిన సూపర్ సిక్స్ కిట్లను అందించారు. నియోజకవర్గాన్ని గుర్తింపు తెచ్చిన బూత్ , కృష్టర్, యూనిట్ఇన్చార్జీలు ,కన్వీనర్లకు అదిష్టానం పంపించిన ప్రసంసా పత్రాలు, మెమో రాండం లుఅందజేసారు. ఈ సమావేశ కార్యక్రమంలో రాబిన్ శర్మ టీం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలి ప్రజలకు ఆ పథకాల పట్ల అవగాహన ఎలా కల్పించాలని తెలిపా రు.

# కేజీబివిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

## – ప్రిన్సిపాల్ శిరీష



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలం లోని స్థానిక కేజిబివి పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని యస్. వో శిరీష ఒక ప్రకటన లో తెలిపారు.ఆమె మాట్లాడుతూ నేటి నుండి 6వ తరగతి. ఇంటర్మీడియట్, 7,8వ తరగతిలో మిగిలిన సీట్ల భర్తీ కోసం అన్లైన్లో దరఖాస్తు చేసుకావా లని, సీట్ల భర్తీలో అనాథ పిల్లలు, డ్రాపౌ ట్స్, విద్యార్థిను లు, ఏ స్సీ, ఎస్టీ, మైనార్టీ . బీసి, ఓసి(బిపియల్) బాలికలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందనీ, వచ్చే నెల 11 లాగా అప్లికేషన్ చేసుకోవాలని తెలిపారు. అవకాశం ను సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు.

# ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాలు పూర్తిచేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి వైయస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. పైలా నర్సింహయ్య, ఎం శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, బోయ గిరిజమ్మ మీడియాతో మాట్లాడుతూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 2024 సాధారణ ఎన్నికల్లో వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయ దుందుకి మోగిస్తుందని,అఖండ మెజారిటీతో రెండోసారి సీఎం గా వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలియజేశారు. రాష్ట్రంలో 90 శాతం కుటుంబలు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది ఉన్నారని, అదేవిధంగా 2019 మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలనే కాకుండా చెప్పనవి కూడా చేశారని తెలియజేశారు. నాడు నేడు ద్వారా స్కూల్స్, హాస్పిటల్స్ రూపురేఖలే మార్చారని, సంక్షేమ పథకాలే మళ్లీ పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసిబి చైర్మన్ లిఖిత, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు నదీమ్ అహ్మద్, మీసాల రంగన్న, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ మాల్యవంతం మంజుల, ఆహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు బి.ఎర్రిస్వామి రెడ్డి, వెన్నపూస రవీంద్రా రెడ్డి, ధనుంజయ్ యాదవ్, చామలూరు రాజగోపాల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ జిల్లా ఇన్చార్జి వెన్నం శివరామిరెడ్డి, పార్టీ అనుబంధ విభాగాల జోనల్ ఇన్చార్జులు రమేష్ గౌడ్, రిలాక్స్ నాగరాజు, బోయ రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

# పరిటాల సునీతకు గ్రామాల్లో ఘనస్వాగతం

**- కందుకూరులో భారీ జనసందోహం నడుమ సాగిన సూపర్-6 ప్రచారం - మాజీ మంత్రి పరిటాల సునీతకు ఘనస్వాగతం**

**- టీడీపీలో చేరిన వైసీపీ కీలక నాయకులు - కందుకూరులో భారీ మెజార్టీ ఇస్తామన్న నాయకులు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలో బాబు సూపర్-6 కార్యక్రమం భారీ జనసందోహం నడుమ సాగింది. గ్రామానికి వచ్చిన మాజీ మంత్రి పరిటాల సునీతకు, జనసేన రాప్తాడు ఇంచార్జి సాకే పవన్ కుమార్ కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తల సందడి నడుమ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి సునీత ప్రచారం నిర్వహించారు. సూపర్ -6 పథకాలకు సంబంధించిన పథకాలను ఇంటింటా వివరిస్తూ ముందుకు సాగారు. అమ్మకు వందనం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, ఆర్థిక భరోసా, రైతులకు పెట్టుబడి సాయం, నిరుద్యోగ భృతి వంటి వాటి గురించి ప్రజలకు వివరించారు. అలాగే కందుకూరులో సమస్యల గురించి సునీత తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ఏం చేయాలన్న దానిపై స్థానికులతో చర్చించారు. వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని అప్పుడు మీ సమస్యలన్నీ పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు కందుకూరులో కీలకంగా ఉన్న వైసీపీ నాయకుడు పూల ఓబిరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 40కుటుంబాల వారు పరిటాల సునీత సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కందుకూరులో ఈసారి పరిటాల సునీమ్మకు భారీ మెజార్టీని అందిస్తామ న్నారు. ఇక్కడ అభివృద్ధి ఏదైనా జరిగిందంటే.. అది తెలుగుదేశంపార్టీ హాయంలోనే అన్నారు. మరోవైపు సునీత మాట్లాడుతూ కందుకూరు గ్రామం అంటే తనకు ప్రత్యేక అభిమానం అని..



ఇక్కడ ప్రజలు చూపిస్తున్న ప్రేమ మరువలేమన్నారు. గ్రామంలో ఇంకా చాలా మంది వైసీపీ నుంచి టీడీపీలోకి రావాలనుకుంటున్నారని.. వారంతా ధైర్యంగా రావచ్చున్నారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని.. మరో రెండు నెలల్లో మన ప్రభుత్వం వస్తుందని వారికి భరోసా ఇచ్చారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. పూల ఓబిరెడ్డి, ఎస్.ఎన్. రామన్న, మాజీ ఎంపిటిసి బండారు వెంకటరాముడు, బండారు హరి, కప్పల పరశురామ్, కప్పల సాయికిరణ్, సాకే లక్ష్మన్న, రిటైర్డ్ ఏఎస్ఐ మధు, ఎస్సి గోపాల్, శంకర్ రెడ్డి, శ్రీకాంత్, తలారి వెంకటరాముడు, ఎస్సి రవి, రాజు, రామాం జనేయులు, శ్రీరాములు తదితర 40కుటుంబాలవారు వైకాపా నుంచి తెదేపాలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన, తీదేపా నాయకులు పాల్గొన్నారు.

# జనసేనలో వేగంగా మారుతున్న సమీకరణాలు...

**- అనంత అర్బన్ టికెట్ భవానికేనా...**

**- మెగా అభిమానులకు ఒక టికెట్ కేటాయించాలన్న ఆలోచన**

**- చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు కావడం ప్లస్ పాయింట్...**

**- మెగా అభిమానులు.. జనసేన శ్రేణుల్లో నూతనోత్సాహం...**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంత అర్బన్ రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. జనసేన టిడిపి బిజెపి కూటమిలో పొత్తు ధర్మంలో భాగంగా అనంతపురం అర్బన్ టికెట్ జనసేనకే అన్న ప్రచారం విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో తాజాగా జనసేన పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయం నుండి వస్తున్న సమాచారం మేరకు జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ కు టికెట్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అత్యంత వేగంగా మారుతున్న సమీకరణల నేపథ్యంలో మెగా కుటుంబానికి భవాని వీర విధేయుడుగా ఉండడం చిరంజీవి యువత జిల్లా అధ్యక్షునిగా విశేష సేవలు అందించిన అనతి కాలంలోనే రాష్ట్ర అధ్యక్షునిగా భవాని నియమితులయ్యారు. చిరంజీవి అండ దండలు పుష్కలంగా ఉండడం.. జనసేన రాష్ట్ర కార్య నిర్వహణ ప్రధాన కార్యదర్శిగా పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించడం ఆయనకు ప్లస్ పాయింట్. మెగా అభిమానుల నుంచి ఒకరికి టికెట్ కేటాయించాలన్న ఆలోచన చేస్తున్న నేపద్యంలో ఇటు జనసేన క్రియాశీలక నాయకుడిగా... అటు చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడిగా సమర్థవంతమైన బాధ్యతలు నిర్వహిస్తున్న భవాని రవికుమార్ ముందు వరుసలో ఉన్నారండడంలో సందేహం లేదు.



సేవ కార్యక్రమాలలో కూడా భవాని రవికుమార్ ఆది నుంచి ఎంతో చొరవ చూపుతున్న విషయం విధితమే. కరోనా కాలంలో భవాని రవికుమార్ అనంత అర్బన్ నియోజకవర్గంలో చేసిన సేవా కార్యక్రమాలు ఎనలేనివి. సేవ కార్యక్రమాల ద్వారా ఆయన అనంత వాసులకు సుపరిచితుడు కావడం బలిజ సామాజిక వర్గంతో పాటు అనంత అర్బన్ లో అన్ని సామాజిక వర్గాలతో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయి. జనసే న శ్రేణులు మెగా అభిమానులు బంధుమిత్ర శ్రేయోభి లాషులు భవాని రవికుమార్ కు టికెట్ కేటాయిస్తే జనసేనను గెలిపించుకునేందుకు ఇప్పటికే కార్యాచరణ రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యాలయం నుండి అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు భవాని రవికుమార్ కు టికెట్ రేసులో ముందున్నారన్న వార్త వారిలో మరింత ఉత్సుకత నింపింది. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు పార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేసిన భవాని రవికుమార్ కు అత్యధిక అవకాశాలు ఉన్నాయని.. ఏదేమైనా నేడో రేపో లేదా ఎల్లుండి అనంత జనసేన టికెట్ ఎవరికన్నది స్పష్టత వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి , శెట్టూరు, రాయదుర్గం



## ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలపండి

**- కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : ప్రజా ప్రభుత్వానికి తమ మద్దతును అందించి అఖండ విజయానికి బాటలు వేయాలని కళ్యాణదుర్గం జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గం పట్టణంలోని ఆయన నివాసంలో ప్రజా వేదికను ఏర్పాటు చేసి కార్యకర్తలతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికలు అత్యంత కీలకమని ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న కాలం ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి కార్యకర్త విజయమే లక్ష్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రతి గడపకు వెళ్లి పలకరించి తమను ఆదరించాలని కోరాలని తెలిపారు.

## పేకాటాడుతున్న వారిపై పోలీసుల దాడులు...

**- రూ.1,51,000లు, 11 సెల్‌ఫోన్లు స్వాధీనం**

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం గాండ్రాల పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 11మందిని అదుపులోనికి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అలాగే పేకాటాడుతున్న వారి వద్ద నుండి రూ. 1,51,000లు , 11సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు.



# మేదరమెట్లలోనూ జగన్ అబద్ధాల విషపు జల్లు - బికే పార్థసారథి

-హామీలు నిలబెట్టుకున్నానన్న జగన్ మాట.. పచ్చి అబద్ధం
-85% హామీలు అమలు చేయకుండా మాట తప్పాడు
-ప్రజా విశ్వాసం కోల్పోయినందునే సభకు లక్ష మంది కూడా రాలేదు
-తన మోసాల్ని టీడీపీకి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మేదరమెట్లలోనూ జగన్ అబద్ధాల విషపు జల్లు అని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికే పార్థసారథి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానన్న జగన్, మాట తప్పి మడమతిప్పాడు, ఓటు అడిగే హక్కు కోల్పోయాడన్నారు. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశాడు. నాసిరకం మద్యం వల్ల కిడ్నీ, లివర్ చెడిపోయి 30,000 మంది ప్రాణాలు పోయి, వారి భార్యల మాంగల్యాలు మంట కలిశాయని, నాసిరకం మద్యంలో జగన్ లక్ష కోట్లు కమిషన్ కొట్టేశాడున్నారు. అందుకే డిజిటల్ పేమెంట్స్ లేకుండా చేశారు. 3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి మాట తప్పాడు. అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి మాట తప్పాడు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా రూ.1000 పెంచుతానని హామీ ఇచ్చి మాట తప్పాడు. విద్యుత్ చార్జీలు పెంచనన్న హామీకి విరుద్ధంగా 9సార్లు పెంచి రూ.64 వేల కోట్ల కరెంటు చార్జీల భారం ప్రజలపై మోపి మాట తప్పాడు. ఇసుక సరఫరాపై మాట తప్పాడు. ఉచిత ఇసుకను రద్దు చేసి రూ.50 వేల కోట్ల కుంభకోణం చేశాడు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి పోగొట్టాడు. ఇద్దరు బిడ్డలకు అమ్మ ఒడి హామీపై మాట తప్పాడు. అమ్మ ఒడికి రూ.13,000 ఇచ్చి నాన్న బుడ్డిలో లక్ష కొట్టేస్తున్నాడు. ఇలా నవరత్నాలను నవమోసాలు చేశాడు. ఫీజు రీయంబర్స్ మెంట్ చంద్రబాబు 16 లక్షల మందికి ఇవ్వగా.. దాన్ని జగన్ 9 లక్షలకే కుదించి 7 లక్షల మంది విద్యార్థులకు నష్టం చేశాడు. రైతు భరోసాకు రూ. 12,500 హామీపై మాట తప్పాడు. రాష్ట్ర నిధుల నుండి రూ.7,500 మాత్రమే ఇస్తున్నాడు. కేంద్రం ఇచ్చేరు రూ.6,000 తానే ఇచ్చినట్టుగా అబద్ధాలు చెబుతున్నాడు. పైగా ఒక్కో రైతుకు లక్ష రూపాయలు లబ్ది చేకూర్చిన రైతు రుణమాఫీని రద్దు చేశాడు. పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గిస్తానన్న హామీపై మాట తప్పాడు.. పైగా పెట్రోల్ రేట్లలో ఏపీ దేశంలో మొదటి స్థానంలో ఉంది. 25 లక్షల పక్కా ఇళ్లు ఉచితంగా నిర్మిస్తానన్న హామీపై మాట తప్పాడు. ఇంటి నిర్మాణాల పేరుతో పేదల్ని అప్పుల పాలు చేశాడు. సెంటు పట్టా పేరుతో రూ.7వేల కోట్లు కుంభకోణం చేశాడు. ఇలా 85% హామీలు అమలు చేయకుండా మాట తప్పాడు. మడమతిప్పాడు. 99% హామీలు అమలు చేశానని పచ్చి అబద్దాలు చెబుతున్నాడు. పంచాయతీలు, మున్సిపాల్టీలకు కేంద్రం పంపిన 12వేల కోట్ల నిధులను జగన్ దారి మళ్లించి స్థానిక సంస్థల్ని నాశనం చేశాడు. జగన్ పాలనలో అన్ని వర్గాలు నష్టపోయాయి. నేర పాలనలో ఐదు కోట్ల మంది బాధితులే. బాధితులందరూ ఏకమయ్యారు. ప్రజా ఆకాంక్ష మేరకు టీడీపీ, జనసేన, బీజేపీ ఒకటై నియంత దోపిడీని అంతం చేస్తామని జగన్ భయపడుతున్నాడు. జగన్ కు ప్రజాబలం ఉంటే ప్రతిపక్షాల ఐక్యతను చూసి ఎందుకు భయపడుతున్నారు. ప్రతిపక్షాల ఐక్యతతో జగన్ ఎన్నికల అక్రమాలు సాగవని ప్యాంట్లు తడుపుకుంటున్నారు. తన చుట్టూ ఉన్న వేలాదిమంది మాఫియాల ఆటలు సాగవని బెంబేలెత్తుతున్నాడు. ప్రజల్ని మోసం చేయడానికి, మాయ చేయడానికి మేదరమెట్లకు 6 జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుండి ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో వంద కోట్లు ఖర్చు చేసి జనాన్ని తరలించే ప్రయత్నం చేశారు. అయినా సభ వెలవెలబోయింది. అందుకే మీడియాపై ఆంక్షలు పెట్టారు. జగన్ ది వాపే గానీ బలం కాదని తేలిపోయిందన్నారు.



## నిశ్శబ్ద అంధత్వవ్యాధి గ్లకోమా

- రిటైర్డ్ జిల్లా అంతత్వ నివారణ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నిశ్శబ్ద అందరితో వ్యాధి గ్రకోమా అని..! రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ కంటి వైద్య అధికారి డాక్టర్ నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ గ్లోకోమా వారం సందర్భంగా వారు ప్రజలకు పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భగవంతుని సృష్టిని కళ్లారా చూడగలడమే ఓ అపూర్వమైన ఆస్తి అని, దృష్టి దోషము ఉన్న అభాగ్యుల జీవితాలలో కారు చీకట్లే ఉండడం బాధాకరమని, కంటి చూపును పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తలను విధిగా తీసుకోవాలని తెలిపారు. కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారి నేత్ర పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రమాదకర అందత్వ కారణ గ్లకోమా దుస్థితి నుంచి దూరంగా ఉండే ప్రయత్నాలు చేయాలని కంటిచూపు క్రమంగా మందగించడంతో ఏర్పడే దృష్టి లోపాన్ని గ్ల కోమా వ్యాధిగా గుర్తించాలని వారు తెలిపారు. గ్లోకోమాను తొలిదశలోనే గుర్తించి, వైద్యముతో న్యాయం చేసుకోవడం జరగాలని తెలిపారు. గ్లోకోమా ముదిరితే కంటి చూపు తగ్గిపోతూ వైద్యులు కూడా నయం చేయలేని నిస్సహాయ దృష్టికి చేరడం జరుగుతుందని, దీంతోపాటు చివరకు కోలుకోలేని అందరితో కూడా జరుగుతుందని తెలిపారు."గ్లోకోమా లేని ప్రపంచ నిర్మాణానికి అందరూ ఐక్యము కావాలని వారు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2.3 శాతం ప్రజలు గ్లకోమా సమస్యతో సతమతమవుతున్నారని తెలిపారు. వయసు పెరిగిన కొద్దీ గ్లకోమా వ్యాధి బారిన పడే అవకాశం పెరుగుతుందని కూడా తెలిపారు. ప్రతి ఏటా మార్చి 10 నుండి 16 వరకు ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. తరచుగా కంటి పరీక్షలు చేయించుకోవడం, గ్లోకోమాను ఎదుర్కొనే ఏకైక మార్గమని తెలిపారు. అదేవిధంగా కంటి నొప్పి లాంటి లక్షణాలు అనుభవంలోకి వచ్చినప్పుడు నేత్ర వైద్యున్ని కచ్చితంగా సంప్రదించాలని తెలిపారు.




## టిడిపి నాయకులు, కార్యకర్తలతో
## సవితమ్మ ఆత్మీయ సమావేశం



**పెనకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలం వెంకటగిరిపాళ్యం మాజీ ఎంపీపీ కేశవయ్య స్వగృహం నందు వెంకటగిరిపాళ్యం, దుద్దెబండ చంద్రగిరి, పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశ కార్యక్రమంను పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ సిపి ఆవిర్భావ దినోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో వైయస్సార్ సర్కిల్లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, దివంగత వైయస్సార్‌కు జోహార్లు పలుకుతూ సీఎం జగన్మోహన్ రెడ్డికి జేజేలు కొడుతూ వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివరాల్లోకెళితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాలు పూర్తి చేసుకుని, నేడు 14వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో వైసీపీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఎంపీపీ పెద్దన్న, కన్వీనర్ మచ్చన్న, సింగల్ విండో డైరెక్టర్లు శివలింగప్ప శ్రీనివాసులు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీటీసీ ప్రసాద్, సచివాలయ కన్వీనర్లు కర్ణాకర్, పూల ప్రసాద్, తిప్పు నాయక్ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సవాళ్లనే సోపానాలుగా మలుచుకుని తిరుగులేని శక్తిగా వైఎస్ఆర్సిపి పార్టీ ఉందని నేడే 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14 వసంతంలో అడుగులు పెట్టిందని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైఎస్ జగన్ పోరాటం చేస్తున్నాడని 2019 ఎన్నికల్లో 50% ఓట్లతో 151 శాసనసభ,22 లోకసభ స్థానాలలో విజయం సాధించి చరిత్ర సృష్టించిందని ఎన్నికల మెనీపేస్టోలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసి విశ్వసనీయతను చాటుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డి అని వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగ్యా నాయక్, చెక్కే తిప్పేస్వామి, తిమ్మప్ప, వెంకట్ రెడ్డి, మారుతి, నరసింహారెడ్డి, శీనా నాయక్, ఎర్రి స్వామి, గురుమూర్తి, బాబు నాయక్, రామాంజనేయులు, వన్నూరు స్వామి, తదితరులు పాల్గొన్నారు

# బాధిత శక్తులు ఏకమై.. విశ్వేశ్వరరెడ్డిని ఓడిస్తాం

-ఆత్మీయ సమావేశంలో సిపిఎం బాధిత కుటుంబాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గత రెండున్నర దశాబ్దాల కాలంగా మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ, సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఆయన ఎదుగుదలకు అహర్నిశలు శ్రమించిన సిపిఎంకు పట్టుకొమ్ములైన కార్మిక, కర్షక, వ్యవసాయ, పారిశుద్ధ్య అనుబంధ సంఘాల బాధిత కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను ఆయన ఏనాడు పట్టించుకోలేదని, బాధిత శక్తులు ఏకమై ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డిని ఓడించడమే లక్ష్యంగా తాము పనిచేస్తామని పూర్వపు సిపిఎం బాధిత కుటుంబాలు పందికుంట టైలర్ రామాంజనేయులు, గందోడి నారాయణస్వామి,కమలపాడు కూర్మన్న, పెద్దన్న, సాదిక్, ఆమిద్యాల రాజశేఖర్ తెలిపారు. మంగళవారం స్థానిక వాల్మీకి కళ్యాణమండపంలో 20 ఏళ్ల పూర్వపు సిపిఎం నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాదిక్, టైలర్ రామాంజనేయులు, పెద్దన్న, కూర్మన్న మాట్లాడుతూ 2004 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిపిఎం తరపున వై విశ్వేశ్వర్ రెడ్డి బరిలో నిలిచినట్లు తెలిపారు. ఆయనను గెలిపించుకునేందుకు సిపిఎం తరపున తాము అహర్నిశలు కష్టపడి పనిచేశామని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు విశ్వేశ్వర్ రెడ్డి ఓడిపోతే ఆయన ఓటమిని ఎవరు జీర్ణించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం వీడి కాంగ్రెస్ తరపున ఒకసారి, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండుసార్లు ఎన్నికల్లో పోటీ చేసినట్లు చెప్పారు. వైకాపా తరపున వై విశ్వేశ్వర్ రెడ్డిని తొలిసారి విజయం వరించినట్లు పేర్కొన్నారు. అన్ని ఎన్నికల్లో ఆయనకు వ్యక్తిగతంగా అండగా నిలిచి విశ్వ నాయకత్వాన్ని బలపరిచినందుకు తాము ఎన్నో ఇబ్బందులు, అవస్థలను ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో వైకాపా తొలిసారి అధికారంలోకి వస్తే తమ




సమస్యలు, ఇబ్బందులు తీరిపోతాయని సంబరపడినట్లు వారు తెలిపారు. అయితే విశ్వేశ్వర్ రెడ్డి పూర్తిగా మారిపోయారని, రాజకీయంగా ఆయన ఎదుగుదలకు కృషిచేసిన సిపిఎం బాధిత కుటుంబాలను గాలికి వదిలేసినట్లు ఆక్రోషం వ్యక్తం చేశారు. కనీసం తమ బాధలు, ఇబ్బందులను పట్టించుకోలేదని మదన పడ్డారు. ఇటీవల ఉరవకొండ కేంద్రంగా అంగన్వాడీలు సమ్మెలో భాగంగా జిల్లా ఇన్చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వాయిని అడ్డుకున్న క్రమంలో మహిళలు పోలీసుల తోపులాటలో ఎంతోమంది తీవ్రంగా గాయపడ్డారని, కనీసం వారిని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి పరామర్శించకుండా ముఖం చాటేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎంతగానో శ్రమించిన చాలామంది బాధితులుగా మిగిలిపోయారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి పూర్తిగా ధనార్జనే ధ్యేయంగా రాజకీయం చేస్తున్నారని వారు విమర్శించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశ్వేశ్వర్ రెడ్డిని ఓడించేందుకు పూర్వపు సిపిఎం ప్రతినిధులు సిద్ధంగా ఉన్నారని, బాధిత శక్తులు ఏకమై ఉరవకొండ శాసనసభ అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డిని ఓడించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పూర్వపు ప్రతినిధులు తిమ్మయ్య, పాల్తూరు సన్నీ, రాజా, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో జనమంతా ఆనందమయం

## – రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పోరేషన్ చైర్ పర్సన్ డాక్టరు నళిని రంగేగౌడు



**మడకశిర మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాల రథసారథి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో జనమంతా ఆనందడోలికల్లో తెలిపోతూ హాయిగా వుంటున్నారని రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పోరేషన్ చైర్ పర్సన్ డాక్టరు నళిని రంగే గౌడు పేర్కొన్నా రు. మంగళవారం వైకాపా ఆవిర్భవించి 13 వంసతాలు పూర్తి చేసుకొని 14వ వసంతంలోకి అడిగిన నేపత్యంలో పట్టణంలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కూడలిలో పార్టీ శ్రేణులతో కూడి అట్టహాసంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవంను జరుపుకున్నారు. ఈ సందరర్భంగా తొలుత వైయస్సార్ విగ్రహనికి క్షీరాభిషేకం చేసి అనంతరం పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు ఒకరికొకరు తినిపించుకొని సంబరం లా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ జన హృదయ నేత జగన్మో హన్ రెడ్డి పార్టీ స్థాపించిన ప్పటి నుండి పార్టీ కి అండదండగా ఉంటున్న ప్రజానికం పార్టీ కార్యకర్తల కు, నాయకులకు, వైసిపి సీనియర్ నాయకులు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు నిరంతరం లబ్దిదారులకు చేకూరాలంటే మరో మారు జగన్ మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిని చేసుకోవల్సిన అవసరం పార్టీ శ్రేణల కన్నా ఎక్కువ ప్రజలపైనే వుందని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్ బి నర్సే గౌడు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు రవిశేఖర్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ నరసింహమూర్తి, రాష్ట్ర నాట్య కళామండలి డైరెక్టర్ నళిని, పట్టణ అధ్యక్షుడు పుట్టకామప్ప ,మాజీ సర్పంచ్ కల్లుమర్రి శ్రీరాములు, సీనియర్ నాయకులు సురంగాల శ్రీనివాసులు, మాజీ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైకాపాని ఆశీర్వదించండి

## – ధర్మవరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరుడు వెంకట కృష్ణారెడ్డి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం గత ఐదు సంవత్సరాలుగా వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసా గాలన్న, భవిష్యత్తులో మరిన్ని కుటుంబాలకు లబ్ధి అందాలన్నా రానున్న ఎన్నికలలో వైకాపా పార్టీకి అందరూ అండగా నిలిచి తమ ఆశీర్వా దాలు దీవెనలు అందించాలని మంగళవారం మండల కేంద్రంలో ని ఎస్సీ కాలనీ, గేటు కొట్టాలా, ప్రధాన రహదారిలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ధర్మవరం శాసనస భ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరు డు కేతిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి ప్రజలను కోరారు. గతంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందాలన్నా సామా న్యులు పలు ఇబ్బం దులు ఎదుర్కొనే పరిస్థితి కాగా, ప్రస్తు తం వైకాపా ప్రభుత్వం అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హత ప్రమాణికంగా స్థానిక సచివాలయ సిబ్బంది వాలంటీర్ల ద్వారా గుర్తించి పారదర్శకంగా లబ్ధిదా రుల ఎంపిక చేపట్టి సకాలంలో సంక్షేమ పథకాలను అంది వ్వడం జరుగుతోంది అన్నారు. గతంలో ప్రభుత్వం అందించే పింఛన్ సొమ్ము అందుకోవడానికి లబ్ధి దారులు పడిగాపులు పడాల్సిన పరిస్థితి కాగా, పింఛన్దారుల ఆర్థిక అవసరాలను గుర్తించిన వైకాపా ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీని లబ్ధి దారుల ఇంటివద్దే పింఛన్ సొమ్ములను అందించడం జరుగు తోంది అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది అన్నారు, ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అందించే సేవల కోసం ప్రజలు దూరప్రాం తాలకు గతంలో వెళ్లేవారని ప్రస్తుతం స్థానికంగానే వారి సమస్యలను పరిష్క రించడం, ప్రభుత్వ సేవలు అందించడానికి గ్రామ సచివాలయాలు వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అందు కుంటున్న సంక్షేమ పథకాలు, భవిష్యత్ తరాల భవిత కోసం చేపడుతున్న పథకాలు ప్రణాళికలు నిరాటంకంగా కొనసా గాలన్న రానున్న ఎన్నికలలో ధర్మవరం శాసన సభ్యులు కేతిరెడ్డి వెంకట్రామి రెడ్డికి, వైకాపా పార్టీకి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఇందుకూరు నారాయణరెడ్డి, జెడ్పిటిసి తిరుమల సేవే నాయక్, మండల కన్వీనర్ సివి నారా యణరెడ్డి, గ్రామ సచివాలయాల కార్యదర్శి భాస్కర్, ముదిగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రయుడు, లోకేష్, కుళ్లాయప్ప, కో ఆప్షన్ నెంబర్ చిన్న బాల ముని, కసిరెడ్డి కృష్ణా రెడ్డి, రామకృష్ణ, గడ్డం వెంకటేశ్వరరెడ్డి, జయమ్మ లక్ష్మీదేవి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏఈ మాకొద్దు – కౌన్సిల్ తీర్మానం



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీరింగ్ స్వాతి ఇక్కడ వద్దని పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మెజార్టీ సభ్యులు మాట్లాడుతూ ఏఈ స్వాతి తన విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఆమెను కమిషనరేట్ కు సరెండర్ చేయాలని తీర్మానించారు. అలాగే 20 లక్షలు ఎన్నికలకు ఖర్చుల కోసం జనరల్ ఫండ్ లో కేటాయించా లని అధికారులు పెట్టిన అంశాన్ని కౌన్సిలర్లు అందరూ వ్యతిరేకించారు. అసలే నిధుల కొరత వల్ల అనేక సమస్యలు పరిష్కారం కావడం లేదని అటువంటప్పుడు ఎన్నికల కోసం నిధులు కేటాయించడం సరికాదని సభ్యులు వ్యతిరేకించారు. టిడిపి కౌన్సిలర్ రత్నప్ప చౌదరి మాట్లాడుతూ, పెద్ద కమ్మవారిపల్లిలో తాగునీటి సమస్య నెలకొందని వీధిలైట్లు వేయమని ఎన్నిసార్లు చెప్పిన ఫలితం లేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారపక్ష కౌన్సిలర్లు సాయి గీత, చెరువు భాస్కర్ రెడ్డి, సూర్య గౌడ్ మాట్లాడుతూ, పట్టణంలో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో కంపు కొడుతుందని విధులు నిర్వర్తించడం లో నిర్లక్ష్యం చూపిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కమిషనర్ అంజయ్య మాట్లాడుతూ, సభ్యులు చెప్పిన అంశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారత జనసేన ,టీడీపీ, బీజేపీతోనే సాధ్యం

## – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మహిళా సాధికారత జనసేన ,టిడిపి ,బిజెపి పార్టీలతోనే సాధ్యమని జనసే న పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పేర్కొన్నారు. మంగళవారం ఆమె మహిళ లతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 51వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 43వ డివిజన్ లో పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన, టీడీపీ, బీజేపీపార్టీలకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగాభి వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని వారి ఆర్థిక ఎదుగుదలకు ఏమాత్రం కృషి చేయకుండా రాష్ట్ర స్థూల ఆదాయం లో మహిళల వాటా ఏమాత్రం లేకుండా చేశారన్నారు. దీనికి తోడు డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేసి వారి సాధికారతను దెబ్బతీసాడని జగనన్న పాలవెల్లువ వల్ల మహిళలకు ఓరిగింది ఏమి లేదన్నారు. వైకాపా ప్రభుత్వం హయాంలో మహిళలపై దాడులు పెరిగాయాని, మహిళలంతా ఈ విశయాలన్ని గ్రహించాలని ఉమ్మడి ప్రభుత్వ స్తాపంతోనే మహిళలకు సముచితమైన సాధికారత లభిస్తుందని వారి ఆర్థిక ఆత్మగౌరవం పెంపొం దించేందుకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సహకారంతో పవన్ కళ్యాణ్ నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుంటారని అన్నారు. వీటితో ఉమ్మడి పార్టీల మేనిఫెస్టోలోని ముఖ్యంశాలను మహిళలకు వివరించారు.. ఈ కార్యక్రమంలో వీర మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తకు గాయాలు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గాజుకుంటపల్లి సమీపంలో మంగళవారం ద్విచక్ర వాహనం అదుపు తప్పిన సంఘటన లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త రామాంజి తీవ్రంగా గాయపడ్డాడు. గాయ పడ్డ బాధితుడని చికిత్సలు నిమిత్తం 108 వాహనంలో స్థానిక ప్రభుత్వాసు పత్రికి తరలించారు.

# మంచినీళ్లు అడిగితే దాడులు చేస్తారా?

## – సిపిఐ ఆధ్వర్యంలో నగరంలో వినూత్న నిరసన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని పార్వతమ్మ కాలనీలో మంచి నీటి సమస్యపై లక్ష్మీదేవి అనే మహిళ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ప్రశ్నిస్తే వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇంట్లోకి ప్రవేశించి మహిళపై దాడి చేయడం సిగ్గుచేటని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని స్థానిక సప్తగిరి సర్కిల్ నుంచి మున్సిపల్ కార్యాలయం మీదుగా సప్తగిరి కూడలి వరకు అర్ధనగ్న ర్యాలీ చేపట్టారు. సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పర్వతమ్మ కాలనీలో లక్ష్మీదేవి అనే మహిళ మంచినీరు, ఇళ్ల పటాలు సమస్యను అడిగితే మహిళాపై ఇంటిలోకి చొరబడి విచక్షణ రహితంగా కాళ్ళు, చేతులతో కొట్టి తలుపులు ముసివేసి హల్చల్ చేసి అంతటితో ఆగకుండా అర్ధగంట తర్వాత వచ్చి ఇష్టానుసారంగా దాడి చేసారని వాపోయారు. మంచి నీరు అడిగితే మహిళపై దాడి చేస్తారా?అంటూ అర్బన్ ఎమ్మెల్యే ని సూటిగా ప్రశ్నించారు.ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశార..ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు రమణయ్య, అల్లిపీరా,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లాయి స్వామి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈశ్వరయ్య, చాంద్భాష, గాదిలింగప్ప, జానకి, వరలక్ష్మి, నగర కార్యవర్గ సభ్యులు సుందర్ రాజు,రామయ్య, మున్నా,రజాక్,ఈడిగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ప్రభుత్వ ఆదేశాల మేరకు రానున్న విద్యా సంవత్సరానికి స్థానిక కేజీబీవీలో ప్రవేశాల కొరకు అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక కేజీబీవీ బాలికల పాఠశాల ఎస్ఓ ఫక్రుబి తెలిపారు. ఆరవ తరగతి ఇంటర్మీడియట్ తరగతుల్లో ప్రవేశాలకు, వీటితోపాటు 7 8 తరగతిలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 12 నుండి దరఖాస్తులు స్వీకరణ చేపట్టినట్లు ఆమె తెలిపారు. అర్హత ఆసక్తి ఉన్న బాలికలు ఆన్లైన్ ద్వారా తమ దరఖాస్తులు నమోదు చేసుకోవా లన్నారు. అనాథలు, బడి బయటకు చిన్నారులు, డ్రాప్స్ లు, పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.

# టిడిపి కూటమి అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన ,బిజెపి కూటమి రాష్ట్రంలో అధికారం లోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు , ప్రజలకు మెరుగైన పాలన అందుతాయని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూ ు మండలం ముట్టాల గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు బాలాజీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను, బీసీ డిక్లరేషన్, మినీ మేనిఫెస్టో పై టిడిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగు ప్రధాన కార్యదర్శి గడుపుడి నారాయణ స్వామి, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండి పరశురాం, ఆత్మకూరు మండలం సోషల్ మీడియా అధ్యక్షుడు బాల ఉద్యమ, ఆత్మకూరు మండలం రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, ముట్టాల గ్రామ మాజీ సర్పంచ్ లింగన్న, ముట్టాల ఎంపిటిసి పారిజాతమ్మ, రాప్తాడు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు తిమ్మరాయుడు బెస్త జయప్ప సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కొల్లాయప్ప మాజీ ఎంపీపీ మారక్క పద్మావతమ్మ లక్ష్మీదేవి ఆత్మకూరు మండలం తెలుగు అధ్యక్షుడు అంకయ్య నందు గ్రామ కమిటీ అధ్యక్షుడు మురళి, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ నిర్మాణ పనులు..



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జొగన్నపేట పంచాయతలో రాత్నలపల్లి నుండి బొమ్మిరెడ్డి పల్లికి అర కిలో మీటర్ మేర దాదాపు రూ.35 లక్షల వ్యయంతో నిర్మి స్తున్న సి.సి రోడ్డు పను లు చేపట్టారు. పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మా ణం చేపట్ట డం జరిగిందని సర్పం చులు సంఘం అధ్యక్షు డు దాసరి శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. మంగళ వారం భూమి పూజ నిర్వహించి సీసీ రోడ్డు పనులను ప్రారంభిం చడం జరిగిందన్నారు. రోడ్డు నిర్మాణ నాణ్యత గా ఎక్కువ కాలం మన్నిక ఉండేలా వేయడం జరుగుతుం దన్నారు.

# కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మంగళవారం గోరంట్ల మండలం బూదిలి గ్రామానికి చెందిన చెన్నకేశవులు అనే వ్యక్తి అక్రమం గా కర్ణాటక మద్యం తీసుకెళ్తుం డగా కోడికొండ చెక్పోస్ట్ నందు పోలీసులు అతన్ని పట్టుకొని అతని వద్ద నుండి 48 ప్యాకెట్లు (90ఎం ల్), టూ వీలర్ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది.

# పీహెచ్‌సిలో మహిళా దినోత్సవం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డి పి ఎం ఓ కుళ్లాయప్ప నాయక్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సీనియర్ మహిళా ఉద్యోగులైన సిహెచ్ఓ గౌరీదేవి పిహెచ్ఎన్ గొర్ల రామలక్ష్మమ్మ ను ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా డిపిఎమ్ఓ కుళ్ళాయప్ప నాయక్ మాట్లాడుతూ ప్రపంచం ప్రేమతో నడుస్తుంటే స్త్రీలు ఆ ప్రేమకు ప్రతిరూపం మన అందరికి స్ఫూర్తినిచ్చే అతి పెద్ద శక్తి స్త్రీమూర్తులని నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు ఎందరో ఉన్నారని స్త్రీలు విద్యావంతురాలు అయితే కుటుంబం బాగుంటుందని కుటుంబాలను పనిని ఒకే సమయంలో చూసుకుంటూ స్త్రీలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్న మహిళల పోరాటం కృషి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవ డానికి ప్రతి సంవత్సరం మార్చిలో మహిళా దినోత్సవం జరుపుకుం టారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం (కొత్తచెరు వు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# మేనమామను చంపిన కేసులో మేనల్లుడి అరెస్టు

**- జిల్లా కేంద్రంలో మొన్న జరిగిన ఈ హత్య కేసును త్వరితగతిన ఛేదించిన అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు**

**- నిందితుడి నుండీ హత్యకు వినియోగించిన కత్తి, ద్విచక్ర వాహనం స్వాధీనం**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అరెస్టయిన నిందితుడి ఆదిత్య శశాంక్, వయస్సు 32 సం., బనగానిపల్లి స్వగ్రామం, నంద్యాల జిల్లా. హత్య ఘటన : అనంతపురం నగరం LIC కాలనీకి చెందిన కె.వి. మూర్తిరావు స్థానిక జెఎన్టీయు ముందున్న తన బాడుగ ఇంట్లో 10-03-2024 రాత్రి హత్యకు గురయ్యాడు. స్వయాన ఇతని మేనల్లుడైన ఆదిత్యశశాంక్ హత్య చేశాడని ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప తెలిపారు.

**కేసు నేపథ్యం :**

హతుడికి ఐదుగురు అక్కచెల్లెల్లు, ఒక సోదరుడు ఉన్నారు. మూర్తిరావు అందరితోను కలుపుగోలుగా ఉండేవాడు. పెద్ద అక్క నాగరత్నబాయి వాళ్లను మాత్రం సరిగా పట్టించుకునేవాడు కాదు. నాగరత్నబాయి కుమారుడైన ఆదిత్య శశాంక్ తిరుపతి ఎస్వీయూనివర్సిటి లో ఎంటెక్ చేస్తుండగా... తన మేనమామ మూర్తి రావ్ ఎంటెక్ వదిలేసి అనంతపురమునకు రావాలని ఇక్కడ మంచి ఉద్యోగము ఇప్పిస్తాను చెప్పాడు. మేనమామ మాటలు నమ్మి ఆదిత్య శశాంక్ అనంతపురం వచ్చాక ఉద్యోగము గురించి పట్టించుకోలేదు. అంతేకాకుండా తన మేనమామ వ్యవహారశైలి నచ్చలేదు. అంతా నేను చెప్పినట్లే జరగాలి, అంతా నా కంట్రోల్ లో వుండాలి అనే బావనతో అణగదొక్కు తున్నాడని తన మేనమామపై కసి పెంచుకున్నాడు. ఈక్రమంలో ...10.03.2024 వ తేదీ రాత్రి జేఎన్టీయూ మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న తన ఇంటిని బాడుగకు తీసుకున్న మణికంఠ ఖాళీచేయగా... భార్య శోభతో కలిసి మూర్తిరావు ఇంటి తాళాలు తీసుకునేందుకు అక్కడికి వెళ్లాడు. ఇదే అదనుగా భావించి మేనమామను ఆదిత్య శశాంక్ కత్తితో పొడిచి విచక్షణారహితంగా హతమార్చాడు. హతుడి కూతురు వైష్ణవి ఫిర్యాదు మేరకు అనంతపురము 1 టౌన్ పోలీసులు హత్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.



**- అరెస్టు ఇలా ...** డి.ఎస్.పి జి. వీరరాఘవ రెడ్డి, పర్యవేక్షణలో అనంతపురము 1 టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ రెడ్డప్ప మరియు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం నిఘా వేశారు. ఈ క్రమంలో రాబడిన పక్కా సమాచారం మేరకు సూపర్ హాస్పిటల్ సర్కిల్ జేఎన్టీయూ రోడ్ సమీపంలో అరెస్టు చేశారు. ఇతని నుండీ ద్విచక్ర వాహనం, హత్యకు వినియోగించిన కత్తి స్వాధీనం చేసుకున్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం కలిసికట్టుగా పని చేస్తాం

**- రాయలసీమ దూదేకుల నూర్ భాషా ఆత్మీయ సమావేశంలో నాయకుల పిలుపు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో 2024 త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అధినేత ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకొని మరో మారు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి కలిసికట్టుగా పని చస్తామని నూర్ భాషా దూదేకుల సంఘం నాయకులు పిలుపుని చ్చారు.

మంగళవారం దూదేకుల నూర్ భాషా ఆత్మీయ సమావేశం అనంతపురం జిల్లా అధ్యక్షులు టి. నబి రసూల్, గౌరవ అధ్యక్షులు పి నిజాం, గౌస్ పీరా ,పట్నం రామాంజిల ఆధ్వర్యంలో అనంతపురం నగరం కళ్యాణదుర్గం రోడ్డు సమీపాన పిజిఆ ర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం రాయ లసీమ నూర్ భాషా దూదేకుల ఆత్మీయ సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రము ఖులు ఓ.రసూల్ దూదేకుల కార్పొరే షన్ చైర్మన్ బి .ముర్తజాబి, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ డి. మస్తానమ్మ,డి .రఫీ నాయకులు రాయలసీమ జిల్లా ల నుండి వైయస్సార్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దూదేకుల కులస్తులు అభివృ ద్ధి చెందాలన్నా లక్ష్యంతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఏ పార్టీలు దూదేకుల కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేయలేద న్నారు. దూదేకుల కులస్తులకు రాజకీయ పదవులు కల్పించినది ఒక్క సీఎం జగన్మో హన్ రెడ్డి మాత్రమే అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలుపు కోసం అదేవిధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిని చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గా ఉన్న టి. నబి రసూల్ ను రాయలసీమ దూదేకుల నూర్ భాషా సంక్షేమ సంఘం చైర్మన్గా ఎంపిక అయ్యారు. ఆత్మీయ సమావే శానికి తరలి వచ్చిన విజయవంతం చేసిన దూదేకుల కులస్తులకు వైఎస్ఆర్సిపి నాయకు లకు, నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం రాయలసీమ జిల్లాల చైర్మన్గా ఎంపికైన టి. నబి రసూల్ ప్రత్యేక అభినం దనలు తెలియజేశారు.

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : లౌకికవాదం భారత దేశంలో కరువైందని ధృవీకరణ పత్రాలు లేని ముస్లిమేతర వలసదారులకు పౌరసత్వం వేగవంతం చేయడానికి వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం, 2019 (సి ఏ ఏ) అమలు కోసం నియమాలు 2024 లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి ముందు జారీ చేయబడే అవకాశం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పేర్కొన్నారు...అల్ ఇండియా తంజీం- ఎ- ఇన్సాఫ్ నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని స్థానిక టవర్ క్లాక్ దగ్గర నిరసన వ్యక్తం చేశారు... ఈ మేరకు జాఫర్ మాట్లాడుతూ సెక్యులర్ విధివిధానాలతో ఏకీభావించే పార్టీలైనటువంటి కాంగ్రెస్, సిపిఐ , సిపిఎం పార్టీలకు ఓట్లు వేసి గెలిపించిమని కోరారు...మరొక్క సారి బీజేపీ పార్టీకి అధికారం కట్టబెడితే మన భారత దేశం నాశనం తథ్యం అని ఘాటుగా విమర్శలు కురిపించారు...భారత్ దేశంలో ఇప్పటి వరకు నాలుగు వేల మసీదులను బీజేపీ పార్టీ టార్గెట్ చేశారని అతి తొందరలో మతం పేరు మీద రాజకీయాలు చేసే ఇలాంటి నీచమైన పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నారు... ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ నగర గౌరవ అధ్యక్షులు అల్లి పీరా, నగర కార్యదర్శి ఖాజా హుస్సేన్, అధ్యక్షులు చాంద్ బాషా, ఇన్సాఫ్ నాయకులు మున్నా, రజాక్ , ఖాదర్ వలీ,నూర్ టీడీపీ తాజ్ , గౌస్ పీర్,హాఫీజ్ , మెహబూబ్ రజా , హుస్సన్ తదితరులు పాల్గొన్నారు.



# లేపాక్షిలో ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి లో మంగళవారం నాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వైసీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.బస్టాండ్ లోని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి దేంగా జగన్మోహన్ రెడ్డి పార్టీ అవిర్భవం చేశాడు అన్నారు.తెలుగుదేశం పార్టీ అవినీతి అక్రమాలకు విసిగిపోయిన ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై వైకాపాను ఆదరించి రాష్ట్ర ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలుసంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బాణాల శ్రీనివాస్ రెడ్డి ,వైస్ ఎంపీపీ లీలావతి, అగ్రీ బోర్డ్ చైర్మన్ ప్రభాకర్,సర్పంచులు మంజునాథ్, అశ్వర్థ నారాయణ,వసుంధర ప్రభాకర్,నిర్మల వేణుగోపాల్ రెడ్డి కొండూరు ఎక్స్ సర్పంచ్ శివప్ప,ఎంపీటీసీలు జైకిసాన్, ఆదినారాయణ, ఆశ్వతప్ప,బాగ్యమ్మ నాగరాజు,నాగజ్యోతి ప్రభాకర్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ తిప్పన్న, హారతి శ్రీనివాస్ రెడ్డి,ప్రసాద్,బీసీ సెల్ అధ్యక్షులు బాలు, సయ్యద్ నిస్సార్, మైనరిటీ సెల్ అధ్యక్షులు ఇర్ఫాన్, కో ఆప్షన్ సభ్యులు బషీర్, మండల నాయకులు చలపతి, నారాయణ స్వామి, మాధవరెడ్డి, టైలర్ అఫీజ్ ,వి రామంజి, శంకరప్ప ,ఆనంద్, శ్రీరామ రెడ్డి, నాగేపల్లి శంకర్ రెడ్డి, కరియప్ప, నాయనపల్లి తిప్పన్న, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి , మోహన్, మద్దిపి శ్రీనివాస్ రెడ్డి , శ్రిరామిరెడ్డి, చోళసముద్రం శ్రీనివాసులు,లక్ష్మి నారాయణ రెడ్డి, శనిక్కాయల మహబూబ్ సాబ్ ,గలిబి పల్లి అంజి, డీలర్ నరస, శ్యామ్ ప్రసాద్ ,ఆది రామారెడ్డి, అన్ని అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరొకసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను ఆశీర్వదించండి

## – మత్స్యకార ఆత్మీయ సమ్మేళనంలో అతిథులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని, అన్ని రంగాల్లోనూ బడుగులకు అవకాశం కల్పిస్తున్న సీఎంను మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకుందామని ముఖ్యఅతిథులు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని గుత్తి రోడ్డులో గల విద్యుత్ కళాభారతి కళ్యాణమంటపంలో మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షులుగా ఇటీవల ఎంపికైన నగేశ్‌కు ఆత్మీయ సత్కారంలో భాగంగా మత్స్యకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ బీసీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జ్ బీసీ రమేశ్ గౌడ్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథులుగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. తొలుత దివంగత నేత వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు నగేశ్, వెంకటనారాయణను సత్కరించారు. ఆ తర్వాత ముఖ్యఅతిథులను గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్, రాజ్‌కుమార్, బాలకృష్ణ, సూరి, రామకృష్ణ, రాజేశ్ నాయక్, శీన నాయక్, గోవిందప్ప, వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవిరెడ్డి, బీసీ నాయకులు ఆదినారాయణ గౌడ్, లక్ష్మీనారాయణ, బీకేఎస్ భూషి, జోగి రాజేంద్ర, జశ్వంత్, హేమ కిరణ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథులు మాట్లాడారు.

# ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

- **పార్టీ జెండా ఎగురవేసిన యువనేత వై ప్రణయ్ రెడ్డి**
- **పార్టీ నేతలతో కేక్ చేసి సంబరాలు**
- **దివంగత మహానేత విగ్రహాన్ని నివాళులర్పించిన నేతలు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పురుడు పోసుకుని 13 ఏళ్లు దాటి విజయవంతంగా 14వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్టీ శ్రేణులు, నేతలు ఉరవకొండలో సంబరాలు చేసుకున్నారు. ముందుగా యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉరవకొండ వైస్సార్సీపీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల సంబరాల మధ్య కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ దిగ్విజయంగా ముందుకు సాగాలని, మరో రెండు దశాబ్ద కాలం పాటు పేద ప్రజలకు సేవలు అందించేలా ప్రభుత్వం మరోమారు అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. జై వైఎస్ జగన్, జై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, జడ్పిటిసి పార్వతమ్మ, ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప, కార్పొరేషన్ డైరెక్టర్లు కౌడికి గోవిందు, జోగి వెంకటేశులు, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్ కుమార్, పార్టీ సమన్వయకర్త ఓబన్న, వార్డు సభ్యులు ఓబులమ్మ, వసికేరి మల్లికార్జున, ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్, వన్నూరు సాబ్, కామర్తి ఎర్రి స్వామి, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్ర స్వామి, చెంగల మహేష్, ఆసిఫ్, గురికాల ఓబులేసు పాల్గొన్నారు.